www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -288 శనివారం 24 జనవరి 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/- 01
Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# ఏడు గంటలు కేటీఆర్ విచారణ

**కోట్ల రూపాయల ఎలక్టోరల్ బాండ్లు,**

**ఫోన్ ట్యాపింగ్‌పై సిట్ ఆరా**

**కొన్నింటికి మాజీమంత్రి ఎదురు ప్రశ్నలు**

**జూబ్లీహిల్స్ వద్ద బీఆర్ఎస్ శ్రేణుల ఆందోళన**



**హైదరాబాద్ :జనవరి 23ప్రజావినికిడి,**
రాష్ట్రంలో రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తున్న ఫోన్‌ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఏడు గంటలకు పైగా సిట్ అధికారులు సుదీర్ఘంగా విచారించారు. ప్రధానంగా ఎలక్టోరల్ బాండ్ల ద్వారా కోట్లాది రూపాయలు సేకరించడం, ప్రముఖుల ఫోన్ ట్యాపింగ్ అంశాలపై సిట్ కేటీఆర్‌పై ప్రశ్నల వర్షం కురిపించింది. ఫోన్‌ట్యాపింగ్ కేసులో విచారణకు హాజరు కావాలంటూ సిట్ ఇచ్చిన నోటీసు మేరకు శుక్రవారం ఉదయం 10:50 గంటల ప్రాంతంలో జూబ్లీహిల్స్ ఏసీపీ కార్యాలయానికి కేటీఆర్ భారీ ర్యాలీగా చేరుకున్నారు. బంజారాహిల్స్‌లోని బీఆర్ఎస్ కార్యాలయం నుంచి పలువురు నాయకులు భారీ సంఖ్యలో కార్యకర్తలతో కేటీఆర్ ఊరేగింపుగా రావడంతో జూబ్లీహిల్స్ ఏసీపీ కార్యాలయానికి 200 అడుగుల దూరంలోనే కార్యకర్తలు, ఇతర నాయకులను పోలీసులు ఆపేశారు.కేవలం కేటీఆర్ కారును మాత్రమే ఏసీపీ కార్యాలయంలోకి అనుమతించారు.
మిగతా 2లో...




# కేరళలో కొత్త రైళ్లకు ప్రధాని మోదీ పచ్చజెండా..

**తెలుగు రాష్ట్రాలకు మరో సర్వీస్**

**కేరళలో మూడు అమృత్ భారత్, ఒక ప్యాసింజర్ రైలును ప్రారంభించిన ప్రధాని**

**తిరువనంతపురం నుంచి తెలంగాణలోని చర్లపల్లికి కొత్త అమృత్ భారత్ సర్వీసు**

**నాన్-ఏసీ కోచ్‌లలోనూ సీసీటీవీ, చార్జింగ్ సాకెట్ల వంటి మెరుగైన సౌకర్యాలు**

**సామాన్యులకు తక్కువ ధరలో సౌకర్యవంతమైన ప్రయాణం లక్ష్యంగా ఈ రైళ్లు**

# సరస్వతీ ఆలయాల్లో ప్రత్యేక పూజలు

**బాసర, వర్గల్‌లో జోరుగా అక్షరాభ్యాసాలు**

**ప్రత్యేక పూజలు చేపట్టిన భక్తులు**

నిర్మల్,**జనవరి 23ప్రజావినికిడి,**
దేశవ్యాప్తంగా వసంత పంచమి వేడుకలను భక్తులు ఉత్సాహంగా జరుపుకున్నారు. విద్య, జ్ఞానం, వాక్చాతుర్యానికి దేవతగా పరిగణించే సరస్వతి దేవికి అంకితం చేయబడింది. జ్ఞానం, విద్య, కళలలో విజయం కోరుతూ ప్రజలు సరస్వతి దేవిని పూజిస్తారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, సృజనాత్మక రంగాలలో ఉన్నవారికి చాలా ముఖ్యమైనది. మారుతున్న ఋతువుల ప్రారంభం, వసంతకాలం ఆగమనాన్ని సూచిస్తుంది. వసంత పంచమి నాడు సరస్వతి దేవిని భక్తగా పూజించడం వల్ల చదువుపై దృష్టి పెట్టడానికి, జీవితంలో సానుకూల మార్పులు వస్తాయని నమ్ముతారు. దీంతో పలు ఆలయాల్లో ముఖ్యంగా అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణలోని బాసర,వర్గల్, ఓయూ క్యాంపస్ తదితర సరస్వతీ ఆలయాల్లో విద్యార్థుల సందడి కనిపించింది. అక్షరాభ్యాసాలకు చిన్నారులు తరలివచ్చారు. మిగతా 2లో...



# ఉద్యమ కేసులతో ట్యాపింగ్ కేసుకు పోలికా?

**కేటీఆర్ ఆత్మపరిశీలన చేసుకోవాలి: మహేశ్‌గౌడ్**

**కవితను కాంగ్రెస్‌లో చేర్చుకోవద్దని చెప్పానని వెల్లడి**



**హైదరాబాద్, జనవరి 23ప్రజావినికిడి,**
ఫోన్ ట్యాపింగ్ కేసు తీవ్రమైనదని, ఈ కేసును తెలంగాణ ఉద్యమ కేసులతో పోల్చడం సరికాదని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. ట్యాపింగ్ కేసు ఎంత తీవ్రమైనదో టెలిగ్రాఫ్ చట్టం చదివితే తెలుస్తుందని.. ఈ కేసుకు సంబంధించి కేటీఆర్ ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ మార్పు ఉండబోదన్నారు. పార్టీ కోసం నిబద్ధతతో పనిచేస్తున్న మిగతా 2లో...

# అనధికార లే ఔట్ల రెగ్యులేషన్ గడువు పొడిగింపు

**ప్రభుత్వం ప్రకటన విడుదల**




# వ్యవసాయం ఓ విజ్ఞానం

**జై కిసాన్‌కు తోడు..జై విజ్ఞాన్..జై అనుసంధాన్**

**గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పిలుపు -సూర్యాపేటలో పలు కార్యక్రమాలకు హాజరు**

సూర్యాపేట,**:జనవరి 23ప్రజావినికిడి,** 'వ్యవసాయం ఒక విజ్ఞానమని' ఇప్పటివరకు ఉన్న జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ నినాదం ప్రస్తుతం జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ ,జై అనుసంధాన్ గా మారిందని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. శుక్రవారం ఆయన సూర్యాపేట జిల్లా, మఠంపల్లి మండలం, మట్టపల్లి లోని శ్రీ లక్ష్మీనరసింహస్వామిని సతీ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు, వేద పండితులు,అధికారులు గవర్నర్ కు పూర్ణకుంభంతో స్వాగతం పలికి వేదాశీర్వచనం ఇచ్చి ప్రసాదం అందజేశారు.దేవాలయ ఆవరణలో వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ని సందర్శించి లబ్దిదారులు, విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. ఆ తర్వాత వేదిక వద్ద హుజూర్‌నగర్ సమీపంలోని ముగ్దుమ్ నగర్ వద్ద 100 ఎకరాలలో 150 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న వ్యవసాయ
మిగతా 2లో...



# నిరాధార ఆరోపణలతో పరువుకు భంగం

**మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్‌కు స్పీకర్ నోటీసులు**



వికారాబాద్,**:జనవరి 23ప్రజావినికిడి,**వికారాబాద్ మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ వికారాబాద్ అధ్యక్షుడు మెతుకు ఆనంద్‌కు తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ లీగల్ నోటీసులు పంపారు. తన న్యాయవాది ద్వారా ఈ నోటీసులు పంపిన స్పీకర్.. పలు అంశాలను అందులో ప్రస్తావించారు. ఆనంద్ తనపై నిరాధార ఆరోపణలు చేసి వ్యక్తిగత ప్రతిష్ఠకు భంగం కలిగించారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మానసికంగా క్షోభ పెట్టినందుకు మాజీ ఎమ్మెల్యే రూ.10కోట్ల మిగతా 2లో...

# అమెరికా మరో సంచలన నిర్ణయం

**డబ్ల్యూహెచ్‌వోనుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటన**

వాషింగ్టన్:**జనవరి 23ప్రజావినికిడి,**
అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. అనేక విషయాల్లో దూకుడుగా వ్యవహరిస్తున్న ట్రంప్ సర్కార్ ఇప్పుడు ప్రపంచ ఆరోగ్య సంస్థ డబ్ల్యూహెచ్‌వోనుంచి అధికారికంగా వైదొలిగింది.రెండోసారి బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పలు సందర్భాల్లో ఆ సంస్థ నుంచి వైదొలుగుతామని హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా అగ్రరాజ్యం తన నిర్ణయాన్ని ప్రకటించడం గమనార్హం. మిగతా 2లో...






# ముగిసిన మిథున్ రెడ్డి ఈడీ విచారణ..

**మీడియాతో మాట్లాడేందుకు నిరాకరణ**

**మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు ముమ్మరం చేసిన దర్యాప్తు సంస్థ**

**కోర్టు ఆదేశాల వల్ల వివరాలు వెల్లడించలేనని స్పష్టం చేసిన ఎంపీ**

**జనవరి 23ప్రజావినికిడి,**
ఏపీ మద్యం కుంభకోణం (ఏపీ లిక్కర్ స్కామ్) కేసులో దర్యాప్తు మరింత వేగవంతమైంది. ఈ కేసులో భాగంగా వైసీపీ రాజంపేట ఎంపీ పి.వి. మిథున్ రెడ్డి శుక్రవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (మిగతా 2లో...





# సరస్వతీ ఆలయాల్లో ప్రత్యేక పూజలు

(మొదటి పేజీ తరువాయి)

నిర్మల్ జిల్లాలోని బాసర శ్రీ జ్ఞానసరస్వతి అమ్మవారి ఆలయంలో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాసర పుణ్యక్షేత్రం. భక్తుల తో కిక్కిరిసిపోయింది. వసంత పంచమి సందర్భంగా అమ్మవార్ల కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారు జామునుంచే ప్రత్యేక అక్షరాభ్యాసం, కుంకుమార్చన పూజలు మొదలయ్యాయి. వేకువ జామునుంచే భక్తుల రద్దీ కొనసాగుతోంది. గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకున్నారు. వివిధ రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అర్థరాత్రి నుంచి చదువుల తల్లి దర్శనం కోసం భక్తులు వేచి ఉన్నారు. చిన్నారుల అక్షర శ్రీకార పూజలు.. గోదావరి నదిలో భక్తుల పుణ్య స్నానాలు కొనసాగాయి. వసంత పంచమిని పిల్లలకు పాఠశాల విద్య ప్రారంభించడానికి శుభప్రదంగా భావిస్తారు. ఈ రోజున చిన్న పిల్లలకు మొదటిసారి రాయడం నేర్పించడం లేదా విద్యకు సంబంధించిన ఏదైనా కొత్త అడుగు వేయడం శుభప్రదంగా భావిస్తారు. ఈ రోజున పేద పిల్లలకు పుస్తకాలు, నోట్‌బుక్‌లు లేదా పెన్నులు దానం చేయడం కూడా పుణ్యప్రదంగా పరిగణిస్తారు. ఈ క్రమంలో అమ్మవారి ఆలయంలో పెద్ద ఎత్తున అక్షరాభ్యాసాలు సాగాయి.

# ముగిసిన మిథున్ రెడ్డి ఈడీ విచారణ..

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్‌లోని ఈడీ జోనల్ కార్యాలయంలో ఆయనను అధికారులు సుమారు ఏడు గంటల పాటు సుదీర్ఘంగా ప్రశ్నించి, కీలక వాంగ్మూలాన్ని నమోదు చేసుకున్నారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో (2019-2024) మద్యం విధానంలో చోటుచేసుకున్న అక్రమాలు, నిధుల మళ్లింపు ఆరోపణలపై ఈడీ మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా గతంలోనే మిథున్ రెడ్డికి సమన్లు జారీ అయ్యాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం ఆయన ఈడీ కార్యాలయానికి చేరుకున్నారు. మద్యం విధాన రూపకల్పన, డిస్టిలరీలతో సంబంధాలు, నిధుల లావాదేవీల వంటి పలు కీలక అంశాలపై అధికారులు ఆయనపై ప్రశ్నల వర్షం కురిపించినట్లు తెలుస్తోంది.విచారణ ముగిసిన అనంతరం బయటకు వచ్చిన మిథున్ రెడ్డి మీడియాతో మాట్లాడేందుకు నిరాకరించారు. ఈ కేసుకు సంబంధించి కోర్టు ఆదేశాలు ఉన్నందున తాను ఎలాంటి వివరాలు వెల్లడించలేనని స్పష్టం చేసి, అక్కడి నుంచి నేరుగా తన నివాసానికి వెళ్లిపోయారు. గతంలో ఏపీ పోలీస్ సిట్ (సిట్) ఇదే కేసులో మిథున్ రెడ్డిని ఏ5 నిందితుడిగా చేర్చి అరెస్టు చేసింది. ప్రస్తుతం ఆయన బెయిల్‌పై ఉన్నారు.సఈ కేసులో రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డిని గురువారం దాదాపు ఏడు గంటల పాటు విచారించిన మరుసటి రోజే మిథున్ రెడ్డిని విచారించడం ప్రాధాన్యత సంతరించుకుంది. విజయసాయి రెడ్డి వాంగ్మూలం ఆధారంగా లభించిన సమాచారంతోనే ఈడీ దర్యాప్తును ముందుకు తీసుకెళుతున్నట్లు తెలుస్తోంది. ఈ వరుస విచారణలతో కేసులో మరిన్ని కీలక వాస్తవాలు వెలుగులోకి వస్తాయని, మరికొందరు ప్రముఖులకు కూడా సమన్లు జారీ చేసే అవకాశం ఉందని దర్యాప్తు వర్గాలు భావిస్తున్నాయి.

# అనధికార లే ఔట్ల రెగ్యులేషన్ గడువు పొడిగింపు

అమరావతి**జనవరి 23ప్రజావినికిడి,**;అనధికార లేఅవుట్ల రెగ్యులరైజేషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం మరోసారి గడువు పొడిగించింది. మున్సిపల్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్ ఈ మేరకు కీలక ప్రకటన చేశారు. లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ 2025 కింద దరఖాస్తులు చేసుకునేందుకు ఏప్రిల్ 23 వరకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఈ పథకం కింద అనధికార లేఅవుట్లను క్రమబద్ధీకరించు కోవాలనుకునే వారు రూ.10,000 ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు. ఇప్పటికే ఎల్ఆర్ఎస్?2025 ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 61,947 దరఖాస్తులు అందినట్లు తెలిపారు. అనధికార లేఅవుట్ల రెగ్యులరైజేషన్ ప్రక్రియలో అధికారులు అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి హెచ్చరించారు. ప్రజలు మధ్యవర్తులను ఆశ్రయించకుండా నేరుగా దరఖాస్తు చేసుకోవాలని, నిబంధనల ప్రకారం పారదర్శకంగా ప్రక్రియ కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గడువులోపే దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ శాఖ కోరింది.

# ఉద్యమ కేసులతో ట్యాపింగ్ కేసుకు పోలికా?

(మొదటి పేజీ తరువాయి)

ఆమెను మారుస్తారని తాను అనుకోవట్లేదని చెప్పారు. కవిత కొత్త పార్టీ పెడితే స్వాగతిస్తామన్నారు. కవిత కాంగ్రెస్‌లో చేరనున్నారన్న ప్రచారంపై స్పందిస్తూ.. ఒకవేళ ఆమె వచ్చినా పార్టీలోకి తీసుకోవద్దంటూ అధిష్ఠానానికి తన అభిప్రాయంగా చెప్పినట్లు వెల్లడించారు. శుక్రవారం సీఎల్పీ కార్యాలయంలో మీడియాతో మహేశ్ గౌడ్ చిట్‌చాట్ చేశారు. నిబంధనల ప్రకారం విచారణ జరుగుతుంటే వ్యక్తిత్వ హననం చేస్తున్నారంటూ కేటీఆర్ మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. సిట్ విచారణలో ఆయన ప్రమేయం ఉన్నట్లు తేలితే జైలు తప్పదని వ్యాఖ్యానించారు. తోడబుట్టిన చెల్లెలే తన భర్త ఫోన్‌నూ ట్యాప్ చేశారని చెబుతుంటే.. కేటీఆర్, హరీశ్‌రావు దగ్గర్నుంచి సమాధానం లేదన్నారు. సిట్ విచారణకు కవితను, ఆమె భర్తనూ పిలవాలన్నారు.

పదేళ్ల పాలనలో అలీబాబా 420 దొంగల మాదిరిగా కేసీఆర్ కుటుంబం దోపిడీకి పాల్పడిందని మహేశ్ గౌడ్ అన్నారు. దేశ భద్రతకు విఘాతం కలిగించే శక్తులకు సంబంధించిన ఫోన్లను మాత్రమే ట్యాప్ చేసేందుకు వీలుంటుందని చెప్పారు. నక్సలైట్లతో సంప్రదింపులు జరుపుతున్నానని ఆరోపిస్తూ తన ఫోన్‌నూ ట్యాప్ చేశారని వెల్లడించారు. కేసీఆర్ కుటుంబంలో తగదాలకు మూలం వాటాల పంపకాల్లో తేడాలేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సింగరేణిలో పారదర్శకత పెరిగిందని తెలిపారు. సిట్ విచారణ లోతుగా జరుగుతున్నందునే జాప్యం జరుగుతోందన్నారు. విచారణ టీవీ సీరియల్‌లాగా కొనసాగుతోందంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలపై ఈ మేరకు స్పందించారు. కాళేశ్వరం అవినీతికి సంబంధించి కేసీఆర్ కుటుంబంపై కేంద్రం ఎందుకు చర్యలు తీసుకోవట్లేదని మహేశ్ గౌడ్ ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య లోపాయికారి ఒప్పందం జరిగిందని ఆరోపించారు. ఈ నెల 28 నుంచి తాను, మీనాక్షి నటరాజన్ రాష్ట్రంలో యాత్రలు చేపట్టనున్నట్లు తెలిపారు. మునిసిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల్ని గెలిపించాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నట్లు వస్తున్న వార్తలపై వివరాలివ్వాలని స్థానిక నాయకత్వానికి సూచించినట్లు చెప్పారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు ఏమీ పాల్పడలేదని స్పష్టం చేశారు.

# నిరాధార ఆరోపణలతో పరువుకు భంగం

## మాజీ ఎమ్మెల్యే మెతకు ఆనంద్‌కు స్పీకర్ నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)

నష్ట పరిహారం చెల్లించాలని స్పీకర్ నోటీసుల్లో పేర్కొన్నారు. అలాగే వారం రోజుల్లో బహిరంగంగా తనకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే చట్టం ప్రకారం.. న్యాయస్థానాల ద్వారా తగు చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. మెతుకు ఆనంద్ ఈ ఏడాది జనవరి 14, 19 తేదీల్లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి.. తనపై నిరాధార, తప్పుడు, అసత్య, అభూత కల్పనలు, కట్టు కథలతో కూడిన అవినీతి ఆరోపణలతో పాటు చేశారని ధ్వజమెత్తారు. తన వ్యక్తిగత జీవితానికి, గౌరవానికి భంగం కలిగించే విధంగా ఆ వ్యాఖ్యలున్నాయని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నోటీసుల్లో వివరించారు.

# వ్యవసాయం ఓ విజ్ఞానం

(మొదటి పేజీ తరువాయి)

కళాశాలకు శంకుస్థాపన చేశారు .అంతేగాక కోదాడ సమీపంలో 50 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న జవహర్ నవోదయ విద్యాలయానికి శంకుస్థాపన చేయడమే కాక, మట్టపల్లి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో కోటి రూపాయల వ్యయంతో నిర్మించనున్న యాత్రికా సదన్, నూతన కిచెన్ షెడ్ కు, మరో కోటి రూపాయల వ్యయంతో నిర్మించే డార్మెటరీ బిల్డింగులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర గవర్నర్ మాట్లాడుతూ వసంత పంచమి రోజున పవిత్ర కృష్ణానది తీరాన ఉన్న మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకోవడం సంతోషమని అన్నారు. అలాగే రైతులకు ఉపయోగపడే వ్యవసాయ కళాశాలకు, విద్యార్థులకు ఉపయోగపడే నవోదయ పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. 'వ్యవసాయం ఒక విజ్ఞానమని', ఇంతకు పూర్వం దేశంలో జై జవాన్, జై కిసాన్, నినాదం ఉండేదని, ఆ తర్వాత జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ నినాదం వచ్చిందని,ప్రస్తుతం ఇది జై జవాన్ ,జై కిసాన్, జై విజ్ఞాన్, జై అనుసంధాన్ గా మారిందని తెలిపారు. గంగ ,యమునా, సరస్వతి లాగే కృష్ణ, గోదావరి, కావేరి నదులు ఉండడం, మట్టపల్లిలో స్వయంభు లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ఉండడం ఇక్కడి ప్రజల అదృష్టమని అన్నారు. జిల్లాలో పెద్ద ఎత్తున వ్యవసాయం సాగు చేయడం, ప్రత్యేకించి పామాయిల్ పెంపకం చేపట్టడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ రైతులకు రెండు కోట్ల 47



లక్షల రూపాయల విలువ చేసే వ్యవసాయ యంత్ర పరికరాల ప్రోసీడింగ్స్ ను అందజేశారు. అంతేకాక స్వయం సహాయక మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ కింద 504 కోట్లు, ఆదాయ వనరుల ను పెంపొందించేందుకు మరో 89 కోట్ల రూపాయల చెక్కులను అందజేశారు. రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో ఏ రాష్ట్రంలో పండించని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా వరి ధాన్యాన్ని పండిస్తున్నామని, దేశంలో ఎక్కడా లేనివిధంగా 85శాతం మందికి ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఐటీ ,ఏఐ కన్నా వ్యవసాయ రంగమే ముందుంటుందని, సాఫ్ట్ వెర్, ఐటి సెక్టార్ ల నుండి వచ్చి వ్యవసాయ రంగంలో పనిచేసే రోజులు వస్తాయని అన్నారు. తెలంగాణ దేశానికే వరి అందించే ఏకైక రాష్ట్రం గా మారిందని, వ్యవసాయ రంగానికి ఇస్తున్న ప్రాధాన్యతలో భాగంగా వ్యవసాయ కళాశాలలు లేని ఉమ్మడి జిల్లాలలో వ్యవసాయ కళాశాలల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో భాగంగానే నిజామాబాద్, రంగారెడ్డి జిల్లాలలో వ్యవసాయ కళాశాలలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. రెండు కోట్ల 50 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని పండించి తెలంగాణ రైతులు దేశంలోనే ముందున్నారని, అలాగే ఇతర పంటల విషయంలో సైతం రాష్ట్ర రైతులు ముందు నిలుస్తున్నారని, ప్రత్యేకించి ఆయిల్ పామ్ సాగులో తెలంగాణ ముందు ఉందని, రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రం పామాయిల్ పంటలో దేశంలో ప్రథమ స్థానంలో నిలుస్తుందని, ప్రస్తుతం 10 లక్షల ఎకరాలలో పామాయిల్ తోటలు పండిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అత్యధికంగా సన్నబియ్యాన్ని సాగు చేయడంతో పాటు, పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్న ఘనత తమదేనన్నారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి ,రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ అల్తాఫ్ జానయ్య, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడారు. మెల్సీ శంకర్ నాయక్ వందన సమర్పణ చేయగా, పార్లమెంట్ సభ్యులు కుందూర్ రఘువీర్ రెడ్డి, శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, కుందూర్ జయవీర్ రెడ్డి, కోదాడ శాసన సభ్యురాలు పద్మావతి, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్రమోహన్, జిల్లా ఎస్పీ కే. నరసింహ, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కేరళలో కొత్త రైళ్లకు ప్రధాని మోదీ పచ్చజెండా.

తిరువనంతపురం **జనవరి 23ప్రజావినికిడి,**

ప్రధాని నరేంద్ర మోదీ కేరళలో కొత్త రైల్వే సేవలకు ఈరోజు పచ్చజెండా ఊపారు. తిరువనంతపురం నుంచి మూడు కొత్త అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లతో పాటు ఒక ప్యాసింజర్ రైలును ఆయన ప్రారంభించారు. దేశంలో రైల్వే కనెక్టివిటీని ఆధునికీకరించే ప్రయత్నాల్లో భాగంగా ఈ కొత్త సర్వీసులను అందుబాటులోకి తెచ్చారు.

కొత్తగా ప్రారంభించిన వాటిలో తిరువనంతపురం-చర్లపల్లి, నాగర్‌కోయిల్-మంగళూరు, తిరువనంతపురం-తాంబరం అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌లు ఉన్నాయి. వీటితో పాటు త్రిస్సూర్-గురువాయూర్ మధ్య కొత్త ప్యాసింజర్ రైలును కూడా ప్రారంభించారు. ప్రారంభోత్సవం అనంతరం ఈ రైళ్లు తమ గమ్యస్థానాలకు బయలుదేరాయి. ఈ నాలుగు సర్వీసులను దక్షిణ రైల్వే నిర్వహించనుంది. తిరువనంతపురం-చర్లపల్లి అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలను కలుపుతూ ప్రయాణిస్తుంది. ఇది తెలుగు రాష్ట్రాల ప్రయాణికులకు ఎంతగానో ప్రయోజనం చేకూర్చనుంది. అలాగే, తిరువనంతపురం-తాంబరం రైలు తమిళనాడులోని పారిశ్రామిక, విద్యా కేంద్రాలకు అనుసంధానంగా ఉంటుంది.

అమృత్ భారత్ రైళ్లను సామాన్యులకు తక్కువ ధరలో మెరుగైన సౌకర్యాలు అందించేలా రూపొందించారు. ఇవి నాన్-ఏసీ రైళ్లు అయినప్పటికీ, వీటిలో ప్రయాణికుల భద్రత కోసం ప్రతి కోచ్‌లో సీసీటీవీ కెమెరాలు, ప్రతి సీటుకు ఫోన్ చార్జర్ సాకెట్, బాటిల్ హోల్డర్ వంటి వసతులు కల్పించారు. కోచ్‌లు విశాలంగా, సౌకర్యవంతంగా ఉన్నాయని ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేశారు. సంప్రదాయ రైళ్లకు, ప్రీమియం రైళ్లకు



మధ్య అంతరాన్ని తగ్గించి, తక్కువ ఛార్జీలతో మెరుగైన ప్రయాణ అనుభూతిని అందించడమే ఈ రైళ్ల లక్ష్యమని రైల్వే అధికారులు తెలిపారు.

## ఇక తమిళనాడు ఎన్‌డీఏతోనే: తమిళనాడు, కేరళలో ప్రచారానికి ప్రధాని శ్రీకారం

దక్షిణాదిన ఇంతవరకు బీజేపీని ఆదరించని తమిళనాడు, కేరళల్లో ప్రధాని మోదీ శుక్రవారం అసెంబ్లీ ఎన్నికల ప్రచారాన్ని లాంఛనంగా ప్రారంభించారు. పాలక పార్టీలు/కూటములపై విరుచుకుపడ్డారు. ప్రధానంగా తమిళనాడులో డీఎంకే టైమైపోయిందన్నారు. అవినీతి డీఎంకే ప్రభుత్వానికి వీడ్కోలు పలకాలని రాష్ట్ర ప్రజలు నిర్ణయించేశారని తెలిపారు. ఇక తమిళనాడు ఎన్‌డీఏతోనే ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. చెన్నై సమీపంలోని మదురాంతకంలో జరిగిన భారీ బహిరంగ సభలో మోదీ ప్రసంగించారు. 'డీఎంకే ప్రభుత్వ నిష్క్రమణకు కౌంట్‌డౌన్ మొదలైంది. ఇది అవినీతి, మాఫియా, నేరాల (కరప్షన్-మాఫియా-క్రైం(సీఎంసీ) సర్కారు. అది ఒక కుటుంబాన్ని మాత్రమే సేవిస్తోంది. ఈ పార్టీలో ఎదగాలంటే.. వారసత్వం, అవినీతి, మహిళలపై అసభ్య వ్యాఖ్యలు, భారత సంస్కృతిని తూలనాడడం.. ఇవే మార్గాలు' అని ధ్వజమెత్తారు. సనాతన ధర్మంపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్ పేరు ప్రస్తావించకుండా ఈ వ్యాఖ్యలు చేశారు. తమిళనాడు అభివృద్ధికి కేంద్రంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం ఎంతో చేసిందని ప్రధాని అన్నారు. 2014కి ముందు కేంద్ర ప్రభుత్వంలో కాంగ్రెస్, డీఎంకే భాగస్వాములుగా ఉన్నప్పుడు విడుదలైన నిధుల కంటే 3 రెట్ల నిధులను తన ప్రభుత్వం తమిళనాడుకు ఇచ్చిందని తెలిపారు. రాష్ట్రంలో ఎంత అవినీతి జరుగుతోందో, ఆ డబ్బు ఎవరి జేబుల్లోకి చేరుతోందో చిన్నపిల్లలకు కూడా తెలుసన్నారు. స్టాలిన్ జమానాలో డ్రగ్స్, మద్యం మాఫియా మాత్రమే పురోగతి సాధించాయని చెప్పారు. రాష్ట్ర ప్రజలు డబుల్ ఇంజన్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని తెలిపారు. ఈ సందర్భంగా మిత్రపక్షం అన్నాడీఎంకే అధినాయకురాలు, దివంగత మాజీ సీఎం జయలలితను ప్రశంసించారు. ఆమె హయాంలో శాంతిభద్రతలు భేషుగ్గా ఉండేవని.. మహిళలకు సంపూర్ణ రక్షణ ఉండేదని తెలిపారు. మదురైలో తిరుప్పన్‌కుండ్రం కొండపై దీపోత్సవానికి సంబంధించిన వివాదాన్ని కూడా ప్రధాని ప్రస్తావించారు. భక్తులకు బీజేపీ మద్దతుగా నిలువగా.. డీఎంకే మాత్రం ఓటుబ్యాంకు రాజకీయాలకు ప్రాధాన్యమిచ్చిందని విమర్శించారు. ఈ సభలో అన్నాడీఎంకే అధినేత పళనిసామి, ఏఎంఎంకే చీఫ్ టీటీవీ దినకరన్, పీఎంకే అధినేత అన్బుమణి రామ్‌దాస్ తదితర మిత్రపక్షాల నేతలు పాల్గొన్నారు.

# ఏడు గంటలు కేటీఆర్ విచారణ

(మొదటి పేజీ తరువాయి)

దాంతో పెద్ద ఎత్తున పోలీసులకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ కార్యకర్తలు నినాదాలు చేస్తూ రోడ్డు మీదనే బైటాయించారు. ఏసీపీ కార్యాలయంలోకి ప్రవేశించిన కేటీఆర్‌ను అప్పటికే వేచి ఉన్న సిట్ అధికారులు ఆయనను ప్రత్యేక గదిలో కూర్చోబెట్టి కొద్ది సేపటి తర్వాత ప్రశ్నించడం ప్రారంభించారు. ఈ విచారణలో డీసీపీలు రితురాజ్, నారాయణ్‌రావు, ఏసీపీలు వెంకటగిరి, శ్రీధర్ తదితరులు పాల్గొనగా.. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నగర స్పెషల్ బ్రాంచ్ జాయింట్ కమిషనర్ విజయ్ కుమార్ కూడా పాల్గొన్నారు. ముఖ్యంగా రూ.12 కోట్లు విలువ చేసే ఎలక్టోరల్ బాండ్స్‌ను సంధ్య శ్రీధర్ నుంచి అప్పటి టాస్క్‌ఫోర్స్ డీసీపీ రాధాకిషన్‌రావు ద్వారా ఒత్తిడి తీసుకొచ్చి మీరు వసూలు చేసింది నిజమేనా? అంటూ ప్రశ్నల వర్షాన్ని సిట్ అధికారులు ప్రారంభించినట్టు తెలిసింది. ఈ విధంగా ఎన్ని కోట్ల రూపాయలను ఎలక్టోరల్ బాండ్స్ పేరిట సేకరించారు, అందుకు మీరు ఎస్ఐబీకి చెందిన కొందరు అధికారుల సహకారాన్ని తీసుకున్న మాట నిజమేనా అని కూడా ప్రశ్నించినట్టు సమాచారం.

అలాగే సిరిసిల్లలో ఫోన్‌ట్యాపింగ్ వార్‌రూమ్‌ను ఏర్పాటు చేసి అక్కడి నుంచి కొన్ని ఫార్మాస్యూటికల్ కంపెనీలు, మరికొందరు వ్యాపారవేత్తలు, సినీ సెలెబ్రిటీల ఫోన్‌ట్యాపింగ్‌లకు పాల్పడింది నిజమేనా అని కూడా సిట్



ప్రశ్నించినట్టు తెలిసింది. అయితే ఏయే సినీనటులు నేను బెదిరించినట్టు మీకు ఫిర్యాదు చేశారని కేటీఆర్ అధికారులను ఎదురు ప్రశ్నించినట్టు సమాచారం. అందుకు మా ప్రశ్నలు అవునా, కాదా అని సమాధానమివ్వండని సిట్ అధికారులు కేటీఆర్‌ను అడిగినట్టు తెలిసింది. అదే సమయంలో, రాధాకిషన్‌రావుకు మీరు కొన్ని ఫోన్ నెంబర్లను పంపించి ట్యాపింగ్ చేయాలని చెప్పారట కదా అనే ప్రశ్నకు.. అలా చెప్పినట్టు ఆయన చెప్పారా అంటూ కేటీఆర్ ఎదురు ప్రశ్నించినట్టు సమాచారం. కాగా పోలీసు అధికారులతో నాకు సంబంధమేమిటని కేటీఆర్ ప్రశ్నించగా.. మరి రాధాకిషన్‌రావు, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావులకు పలుమార్లు మీరు ఫోన్ చేసినట్టుగా ఉంది కదా అని సిట్ అధికారులు ప్రశ్నించినట్టు తెలిసింది. అదే సమయంలో ఒక అధికారి కేటీఆర్ ముందు కొందరి పేర్ల జాబితాను ఉంచి వీరంతా మీకు తెలుసా అని ప్రశ్నించగా.. రాజకీయ నాయకుడిగా చాలా మంది కలుస్తారు, మాట్లాడుతారు అందరినీ గుర్తు పెట్టుకోలేం కదా అని ఆయన సమాధానమిచ్చినట్టు సమాచారం.

మధ్యాహ్నం 2-3 గంటల వరకు భోజన విరామం ఇచ్చాక.. సాయంత్రం 6.15 గంటల వరకు కేటీఆర్‌కు పలు ప్రశ్నలను సిట్ అధికారులు సంధించినట్టు తెలిసింది. కొన్నింటికి సమాధానమిచ్చిన కేటీఆర్ మరికొన్ని ప్రశ్నలకు ఎదురు ప్రశ్నలు వేస్తూ పోయారని సమాచారం. మొత్తమ్మీద ఏడు గంటలకు పైగా కేటీఆర్‌ను విచారించిన సిట్ అధికారులు.. ఆ సమాచారాన్ని పూర్తిగా రికార్డు చేసినట్టు తెలిసింది. చివరగా విచారణ కొనసాగుతున్నదనీ, అవసరమైతే మరోసారి పిలుస్తామని సిట్ అధికారులు కేటీఆర్‌కు తెలిపి పంపించివేశారని సమాచారం. సాయంత్రం 6.30 గంటల ప్రాంతంలో జూబ్లీహిల్స్ ఏసీపీ కార్యాలయం నుంచి వెలుపలికి వచ్చిన కేటీఆర్‌ను చూసి, బయట వేచి ఉన్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద పెట్టున 'కేటీఆర్ జిందాబాద్', 'పోలీస్ డౌన్ డౌన్' అంటూ నినాదాలు చేశారు. వారి నినాదాల మధ్య కారెక్కిన కేటీఆర్.. తన కాన్వాయ్ తో వెళ్లారు.

కేటీఆర్ విచారణ సాగుతున్నంత సేపు పలు మార్లు బీఆర్ఎస్ కార్యకర్తలు తోసుకొని ముందుకు రావడం, వారిని పోలీసులు వెనక్కి నెట్టేయడంతో కొంత ఉద్రిక్త పరిస్థితి అక్కడ నెలకొన్నది.

# డబ్ల్యూహెచ్‌వో నుంచి వైదులుగుతున్నట్లు అమెరికా ప్రకటన

(మొదటి పేజీ తరువాయి)

కొవిడ్ మహమ్మారిని అదుపు చేయడంలో, సంస్కరణలను అమలుచేయడంలో డబ్ల్యూహెచ్‌వో విఫలమైందని అమెరికా ఆరోగ్య, మానవ సేవల విభాగం తెలిపింది. ఇకపై డబ్ల్యూహెచ్‌వోకు అమెరికా నుంచి వచ్చే అన్నిరకాల నిధులు నిలిపివేస్తున్నామని.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న దాని అన్ని కార్యాలయాల నుంచి యూఎస్ సిబ్బందిని వెనక్కి పిలిపించినట్లు వెల్లడించింది. ఈ సంస్థకు సంబంధించిన సాంకేతిక కమిటీలు, వర్కింగ్ గ్రూపుల నుంచి కూడా తప్పుకుంటున్నట్లు తెలిపింది. అయితే ఇకనుంచి పరిమిత పరిధి మేరకు డబ్ల్యూహెచ్‌వోతో కలిసి పనిచేయనున్నట్లు యూఎస్ ఆరోగ్యశాఖ అధికారులు వెల్లడించారు. అయితే డబ్ల్యూహెచ్‌వో నుంచి అగ్రరాజ్యం వైదొలిగే సమయానికి అమెరికా దానికి 260 మిలియన్ డాలర్ల (రూ.2,382 కోట్లు) బకాయిలను చెల్లించాల్సి ఉందని బ్లూమ్‌బెర్గ్ నివేదికలు వెల్లడించాయి. ఈ విషయంపై డబ్ల్యూహెచ్‌వో అధికారులు మాట్లాడుతూ.. సంస్థ నుంచి తప్పుకుంటున్నట్లు అమెరికా వెల్లడించగానే సరిపోదని.. సంస్థకు బకాయిపడిన 260 మిలియన్ డాలర్లను చెల్లించేవరకు డబ్ల్యూహెచ్‌వో నుంచి యూఎస్ ఉపసంహరణ పూర్తి కాదన్నారు. అయితే ప్రపంచ ఆరోగ్య సంస్థకు చెల్లించాల్సిన బకాయిలపై అమెరికా అధికారిక వర్గాలు స్పందిస్తూ.. సంస్థ నుంచి వైదొలగడానికి ముందు బకాయిలను పూర్తిగా చెల్లించాలనే చట్టబద్ధమైన నియమమేమీ లేదన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
శనివారం 24 జనవరి 2026

## ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ జాతీయ మహా సభలకు టీఎన్జీఓల ప్రతినిధి బృందం హాజరు



**ప్రజావినికిడి, (నాంపల్లి):** మహారాష్ట్రలోని షిరిడీలో నిర్వహిస్తున్న "ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ ఫెడరేషన్" జాతీయ మహాసభలకు హైదరాబాద్ జిల్లా టీఎన్జీఓల ప్రతినిధి బృందం హాజరైంది. టీఎన్జీఓ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు విక్రమ్ కుమార్ నాయకత్వంలో జిల్లా కార్యదర్శి కుర్రాడి శ్రీనివాస్,ఈఎన్టి ఆస్పత్రి యూనిట్ అధ్యక్షులు టి.రాజు, ఐటిఐటీఓ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి ప్రతినిధులుగా ఈ సదస్సులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ఉద్యోగ సంఘాల నేతలతో వారు సంభాషించి, ఆయా రాష్ట్రాల్లో ఉద్యోగుల సమస్యలు, పరిష్కార మార్గాలపై చర్చించారు.ఇదే మహాసభల్లో పాల్గొన్న టీఎన్జీఓ కేంద్ర సంఘం అధ్యక్షులు వైస్-చైర్మన్ మారం జగదీశ్వర్ ను ప్రతినిధి బృందం కలిసి వినతి పత్రం అందజేసింది. హైదరాబాద్ జిల్లాలోని ఉద్యోగులు ఎదుర్కొంటున్న వివిధ గ్రీవెన్స్‌లను, పదోన్నతుల్లో జాప్యాన్ని ఇతర పరిపాలనాపరమైన ఇబ్బందులను జాతీయ మహాసభల వేదికగా చర్చించి, పరిష్కారానికి చొరవ చూపాలని వారు కోరారు.జాతీయ స్థాయి నాయకుడిగా కేంద్ర సంఘం అధ్యక్షుడిగా హైదరాబాద్ ఉద్యోగుల పక్షాన నిలవాలని విక్రమ్ కుమార్ బృందం విజ్ఞప్తి చేయగా, జగదీశ్వర్ సానుకూలంగా స్పందించారు.ఈ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని ఆయన భరోసానిచ్చారు.

# రోడ్డు భద్రత మహోత్సవాలు..





**ప్రజావినికిడి,(నాగోల్):**
డ్రైవింగ్ టెస్టింగ్ ట్రాక్ నాగోల్ ఆర్డిఓ ఆఫీస్ ప్రాంగము నందు ఆర్టీఓ అమర్నాథ్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మహోత్సవాల సందర్భంగా వాసన్ ఐ కేర్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో డ్రైవింగ్ లైసెన్స్ కోసం వచ్చిన అభ్యర్దుల కోసం మెగా కంటి పరీక్షా శిబిరం నిర్వహించటం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెటిసి రమేష్,ఆర్టీఏ మెంబర్ సురేష్ లాల్ ఎంవీఐ లు ఎఎంవి లు అదేవిధంగా నాగోల్ సిబ్బంది పాల్గొనటం జరిగింది.ఈ కార్యక్రమంలో జెటిసి రమేష్ మాట్లాడుతూ వాహనం నడపటానికి కంటి చూపు ఎంతో ముఖ్యమని తెలిపారు.ప్రతిఒక్కరు విధిగా కంటి పరీక్షలను చేయించుకొని డాక్టర్ ల చూచనలను పాటిస్తూ రోడ్ ప్రమాదాలను నివారించాలని సూచించారు. మోటివేషనల్ స్పీకర్ ఆకెళ్ల రాగవేందర్ మాట్లాడుతూ, సమాజం లో రోడ్డు ప్రమాదాల వల్ల ఎక్కువ మరణాలు సంభవించడం జరుగుతున్నాయి అని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆర్టీఓ కిష్టయ్య,ఆఫీసర్స్ అదేవిధంగా నాగోల్ మలక్పేట్ ఆర్టీఓ ఆఫీసర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### నాగోల్ డివిజన్ లో పలు అభివృద్ధి పనులకు
# కార్పొరేటర్ చింతల అరుణ శంకుస్థాపన





**ప్రజావినికిడి,(నాగోల్):**
నాగోల్ డివిజన్‌లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కీలక అడుగు రూ.1.50 కోట్లతో నూతన మంచినీటి పైప్‌లైన్, యు.జి.డీ పనులకు శంకుస్థాపన
నాగోల్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో ప్రజలు ఎన్నాళ్లుగా ఎదుర్కొంటున్న మంచినీటి సమస్య, డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా కీలక ముందడుగు పడింది. దాదాపు రూ.1 కోటి 50 లక్షల వ్యయంతో చేపట్టనున్న నూతన మంచినీటి పైప్‌లైన్ మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (యు.జి.డీ) పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది.
ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొనగా నాగోల్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి చింతల అరుణ సురేందర్ యాదవ్ హాజరై పనులకు శ్రీకారం చుట్టారు.
ఈ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా నరసింహస్వామి కాలనీ,మల్లికార్జున హిల్స్ కాలనీ, రామాంజనేయ కాలనీ,సహదేవ్ సింగ్ నగర్,ఆనంద్ నగర్ ప్రాంతాల ప్రజలకు ప్రయోజనం చేకూరేలా ఫతుల్లగూడసమీపంలోశంకుస్థాపన నిర్వహించారు.
ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ,నాగోల్ డివిజన్‌ను మౌలిక వసతుల పరంగా మరింత అభివృద్ధి చేయడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి కాలనీలో దశలవారీగా పనులు పూర్తి అయ్యేలా కఠినంగా పర్యవేక్షణ చేస్తానని,ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నాణ్యమైన పనులు జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.వీటి ద్వారా స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులోకి రావడంతో పాటు వర్షాకాలంలో డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా ఉంటాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ నాయకులు, ప్రజాప్రతినిధులు వస్పరి మల్లేష్, పాల్వాయి సంజీవరెడ్డి,పంగ శ్రీకాంత్,రావుల శ్రీనివాస్ గౌడ్,పద్మ రెడ్డి,వినోద్ యాదవ్, సంతోష్ కుమార్, మనోజ్ కుమార్,శివ కుమార్,మునిందర్, బ్రహ్మానంద్ రెడ్డి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అద్దె సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవనం నుంచి సర్కార్ భవనంలోకి తరలింపు..
### శంషాబాద్ సబ్ రిజిస్టర్ కార్యాలయన్ని ప్రారంభించిన:
### ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, జోనల్ కమిషనర్ చంద్రకళ



**ప్రజావినికిడి, (శంషాబాద్):జనవరి 23**,తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ కార్యాలయాలను అద్దె భవనాల నుండి ప్రభుత్వ సొంత భవనాల్లోకి తరలించే ప్రక్రియలో భాగంగా, శంషాబాద్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని నూతన ప్రాంగణానికి మార్చడం జరిగింది. శంషాబాద్‌లోని ఎయిర్ పోర్ట్ కాలనీలో ఉన్న కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ నూతన కార్యాలయాన్ని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, జిహెచ్ఎంసి శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళ కలిసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు ప్రభుత్వ నిధులను ఆదా చేసేందుకు కార్యాలయాలను ప్రభుత్వ భవనాల్లోకి మారుస్తున్నట్లు తెలిపారు.ప్రజలు ఈ మార్పును గమనించి, రిజిస్ట్రేషన్ సేవల కోసం నూతన కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.ఈకార్యక్రమంలో సబ్ రిజిస్టర్ అధికారి రమాదేవి,సీనియర్ నాయకులు గణేష్ గుప్తా,నీరటి రాజు ముదిరాజ్,చంద్రారెడ్డి, శంషాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ సుష్మ మహేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్,మాజీ కౌన్సిలర్లు వెంకటేష్ ముదిరాజ్,శ్రీనివాస్ గౌడ్ సంజయ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ లో పలు సమస్యలను
# పర్యవేక్షించిన కార్పొరేటర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి





**ప్రజావినిడి, (ఎల్బీనగర్):**
శుక్రవారం రోజు బి.ఎన్. రెడ్డిట నగర్ డివిజన్ పరిధిలోని గాంధీనగర్ సంక్షేమ సంఘం భవనంలో సీనియర్ సిటిజన్స్ డే కేర్ సెంటర్ సాంక్షన్ అయినందున కాలనీ సమస్యలు పరిష్కరించాలని కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి కాలనీలో పర్యటించారు.
ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, కాలనీ సంక్షేమ సంఘం భవనంలో సీనియర్ సిటిజన్స్ డే కేర్ సెంటర్ సాంక్షన్ అయిన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది కాలనీలోని రోడ్లు,డ్రైనేజీ,వీధి దీపాలు,పారిశుధ్యం తదితర మౌలిక సదుపాయాల పరిస్థితిని పరిశీలించి, స్థానిక ప్రజల నుంచి ప్రత్యక్షంగా సమస్యలను తెలుసుకున్నారు.
కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించిన కార్పొరేటర్ ప్రతి సమస్యను గమనించి సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని దశలవారీగా పరిష్కార చర్యలు చేపడతామని తెలిపారు.అభివృద్ధి పనులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా అవసరమైన నిధులు సమకూర్చి,కాలనీలో అన్ని అభివృద్ధి కార్యక్రమాలను ప్రాధాన్యత క్రమంలో ఒకటొకటిగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు.
అలాగే ప్రజల సహకారం ఉంటే గాంధీనగర్‌ను మరింత అభివృద్ధి చెందిన కాలనీగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు.ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని,ప్రతి ఒక్కరి సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తామని కార్పొరేటర్ ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.
అనంతరం నేడు బాలాపూర్ లో జరిగే జాగో భాగ్యనగర్ చలో బాలాపూర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాలనీ వాసులకు కరపత్రాలను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రావు, ప్రధాన కార్యదర్శి ప్రేమ్ నాథ్,కాలనీ అధ్యక్షులు మల్లారెడ్డి, సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు అప్పారావు, నరసింహారెడ్డి,భరత్ కుమార్,రాంబాబు రామకృష్ణా ప్రభాకరరావు,నారాయణ అన్నపూర్ణ బాలాజి ,ఆరీఫ్ ప్రేమరాజ్,శ్రీ దేవి, గోవర్ధన్ గుప్తా, అరవింద్ గౌడ్,రవీంద్ర నాథ్,ఆగయ్య, మస్తాన్,రామరావు, రాధ కృష్ణ మూర్తీ, నాగేశ్వర్ రావు మరియు పార్టీ డివిజన్ సీనియర్ నాయకులు రవిశంకర్,డివిజన్ బీజేవైఎం అధ్యక్షులు సురేష్ కుమార్,ఎస్సీ మోర్చా సెక్రెటరీ దుర్గాప్రసాద్,సాగర్ మరియు తదితరులు ఉన్నారు.

## కేటీఆర్‌పై కక్షసాధింపు చర్యలు
# ప్రజాస్వామ్యానికి విరుద్ధం



**ప్రజావినికిడి, (శంషాబాద్):జనవరి 24**,భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు పై కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షతో నోటీసులు, కేసులు పెట్టడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని శంషాబాద్ మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంచర్ల మోహన్ రావు అన్నారు. తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్సీ ఎల్ రమణ కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ప్రశ్నించే గొంతును అణచివేయాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైరెక్షన్‌లోనే ఈ రాజకీయ డ్రామా నడుస్తోందని,ఇది ప్రజలకు స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నారు.ఎన్ని నోటీసులు ఇచ్చినా, ఎన్ని కేసులు పెట్టినా కేటీఆర్‌ను ఏమీ చేయలేరని,ఆయన ప్రజల విశ్వాసం పొందిన నాయకుడని స్పష్టం చేశారు. కేటీఆర్‌ను చూసి కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు వణుకుతోందో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రజల పక్షాన నిలబడి ప్రశ్నిస్తే నోటీసులు పంపించడం ఇదేనా ఇంద్రమ్మ రాజ్యం? ఇదేనా ప్రజాపాలన? అని ప్రశ్నించారు.ఎన్ని కేసులు పెట్టినా,ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజల పక్షాన నిలబడే కేటీఆర్ పోరాటాన్ని ఆపలేరని అన్నారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ మాజీ ఎంపీపీ మురళీధర్ రెడ్డి,మాజీ జెడ్పీటిసి బి.సతీష్ కుమార్, జుక్కల్ విలేజ్ పార్టీ అధ్యక్షుడు జంగారెడ్డి వీరాచారి,ఎం కృష్ణ, సాయి కృష్ణ,గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి



**(వాజేడు):జనవరి 23,,ప్రజావినికిడి** చిన్న గొల్లగూడెం గ్రామానికి చెందిన తాదూరి రంజిత, కృష్ణాపురం గ్రామానికి చెందిన మడే బతుకమ్మ ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ,ఆర్థికంగా నష్టపోయారు. ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా, మడే బతుకమ్మకు రూ.23,000లు, తాదూరి రంజితకు రూ.14,000ల విలువైన చెక్కులు మంజూరయ్యాయి. ఈ చెక్కులను ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ శుక్రవారం బాధితులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు, అనారోగ్య కారణంగా ఆసుపత్రిలో చికిత్స పొంది ఆర్థికంగా నష్టపోయిన వారు ఆసుపత్రి బిల్లులతో పాటు సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి బాధితుడికి తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.కె. ఖాజావలి రాణి మేకల రాంబాబు,సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి చేయూత



**ఎల్బీనగర్):జనవరి 24, (ప్రజావినికిడి)**
నాగోల్ డివిజన్ జైపూరి కాలని వినాయక్ నగర్ బీరప్ప టెంపుల్ దగ్గర నివాసం ఉంటున్న ముచ్చ మల్లేశ్వర్ రావు అనారోగ్యంతో మరణించడంతో ఆ నిరుపేద కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.పోచంపల్లి రాజేందర్ రెడ్డి ఇట్టి విషయాన్ని తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి కుటుంబ పరిస్థితి తెలుసుకొని వారికి 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి కుటుంబానికి ధైర్యాన్ని ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మణికొండ రమణ, గుమ్మడి వెంకట్ రెడ్డి,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# నార్సింగి లో ఘనంగా పశువు సంక్రాంతి పండగ సంబరాలు





**ప్రజావినికిడి, (శంషాబాద్):**
గ్రేటర్ హైదరాబాద్ లో నార్సింగిలో పశువు సంక్రాంతి సంబరాలు మార్కెట్ కమిటీ చైర్మన్,డైరెక్టర్లు కలిసి అంగరంగ వైభవంగా జరిపారు.అదేవిధంగా ఈ సంవత్సరం మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో పశువు సంక్రాంతి జాతరను నిర్వహించడం జరిగింది.పశువులకు రంగులతో అలంకరించి పూజించి జాతర చేశారు.ఈ పశువు సంక్రాంతి జాతర సంక్రాంతి తర్వాత రెండవ శు క్రవారం జరుపుతారు ఇక్కడ అన్ని జాతుల చెందిన ఆవులు,గేదెలు, ఎద్దులు క్రయవిక్రయాలు జరుగుతాయి ఈ సంవత్సరము ఒకే రైతు పది గేదెలను కొనుగోలు చేశాడు. సుమారుగా తొమ్మిది లక్షల పైన ఖరీదు చేశాడు ఈ పశువు సంక్రాంతి జాతరలో చతిస్గఢ్,హర్యానా, కర్ణాటక,మహారాష్ట్ర, గుజరాత్,చండీఘఢ్, పంజాబ్ రాష్ట్రాలలోని సభ్యులు పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి వచ్చిన రైతులకు మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్ ఆధ్వర్యంలో భోజన సదుపాయంతో పాటు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ వేణు గౌడ్,వైస్ చైర్మన్ దశరథ్ యాదవ్ డైరెక్టర్లు శ్రీకాంత్ గౌడ్ దావనకర్ గౌడ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు కాలనీ నూతన ప్రవేశ ముఖ ద్వారం
# ప్రారంభించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి





**ప్రజావినికిడి,(హయత్ నగర్):**
హయత్ నగర్ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవాలయం హైకోర్టు కాలనీ నూతన ప్రవేశ ముఖ ద్వారం నక్క రఘునందన్ యాదవ్ జ్ఞాపకార్థం వారి సతీమణి నక్క పుణ్యవతి సహకారంతో నిర్మించిన ముఖ ద్వారా ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ,ఇట్టి ఆర్చి నిర్మాణం కోసం సహాయ సహకారాలు అందించిన నక్క కుటుంబసభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.గతంలో చిన్నపాటి వర్షానికి ఇట్టి కాలనీ జలమయం అయ్యేది అని దానికి ప్రత్యామ్నాయంగా బాక్స్ డ్రైన్స్ నిర్మించడం జరిగింది అని గుర్తు చేశారు.అలాగే కాలనీల అన్ని రోడ్ల నందు డ్రైన్స్,రోడ్లు,మంచినీటి సౌకర్యాలు కల్పించడం జరిగింది అని గుర్తు చేశారు.పార్టీలకు అతీతంగా నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుంది అని తెలిపారు.ఇప్పటికే ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడం జరిగింది అని అన్నారు.రాబోయే రోజుల్లో శివారు ప్రాంతాల్లో ఉన్న ప్రతి ఒక్కరికి మంచినీరు అందించడం జరుగుతుంది అని హామీ ఇచ్చారు.ఇప్పటికే పనులు ప్రారంభం కావడం జరిగింది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి,డివిజన్ అధ్యక్షులు చెన్నగొని శ్రీధర్ గౌడ్,మహిళా అధ్యక్షురాలు అంజలి,తూర్పు కాలనీల అధ్యక్షులు దీపావళి శ్రావణ్ కుమార్,భాస్కర్ సాగర్,మల్లేశ్ ముదిరాజ్,గుత్తా లక్ష్మణ్ రెడ్డి,గుజ్జ జగన్ మోహన్,దీపావళి శ్రీకాంత్,ప్రదీప్,కాలనీ
అధ్యక్షులు శ్రీనివాస్,ఉపాదక్షులు మోహన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి సూర్య ప్రకాష్,కార్యనిర్వాహక కార్యదర్శి మురళి కృష్ణరాజు,నక్క వెంకట్ స్వామి,నక్క వంశీకృష్ణ యాదవ్,నక్క ప్రసాద్ బాబు యాదవ్,నక్క ప్రవీణ్ కుమార్ యాదవ్,నక్క శ్రావణ్ కుమార్ యాదవ్,దేవాలయం ఆలయ కమిటీ అధ్యక్షులు వెంకటేశ్వరరావు,ప్రధాన కార్యదర్శి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నాగోల్ డివిజన్ పరిధిలోని పలు
# అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన





**ప్రజావినికిడి, (నాగోల్):**
నాగోల్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల యందు దాదాపు ఒక కోటి యాభై లక్షల రూపాయల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాల(నూతన మంచినీటి పైప్ లైన్ పనులకు యు.జీ.డీ) శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ పాల్గొన్నారు.దానిలో భాగంగా నర్సింహాస్వామి కాలనీ,మల్లికార్జున హిల్స్,రామాంజనేయ కాలనీ,సహదేవ్ సింగ్ నగర్,ఆనంద్ నగర్ నుంచి ఫతుళ్ళ గూడ పోయే దారిలో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.అనంతరం సుధీర్ రెడ్డి గారు మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడం జరుగుతుందని అన్నారు.గతంలో చిన్నపాటి వర్షానికి పలు కాలనీలు ముంపునకు గురయ్యేవని ప్రస్తుతం బాక్స్ డ్రైన్స్,ట్రంక్ లైన్స్ నిర్మాణల వల్ల ముంపు సమస్యల నుంచి ప్రజలకు విముక్తి కలిగించడం జరిగింది అని అన్నారు.నియోజకవర్గ అభివృద్దే తన లక్ష్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ భారస నాయకులు ఆనంతుల రాజిరెడ్డి,చెరుకు ప్రశాంత్,డివిజన్ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి,సతీశ్,ఆజాద్,సీతా రాములు,పీ.ఏం.ఆర్.రాజు,శ్యామ్,భాస్కర్ మరియు పలు కాలనీల అధ్యక్ష,కార్యవర్గ సభ్యులు రామ్ చందర్,యాదయ్య, సత్తిరెడ్డి,పాండు, వెంకటరమణ, మధుగౌడ్,నవీన్ రెడ్డి డివిజన్ పరిధిలోని మహిళలు,కార్యకర్తలు,పార్టీ అభిమానులు,యువత ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మరోమారు ఔదార్యం చాటుకున్న కెసిఆర్
## మెడిసిన్ చదువుకోవడానికి విద్యార్థికి సాయం

గజ్వేల్,**జనవరి 23ప్రజావినికిడి,**
మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు మరోసారి ఔదార్యాన్ని చాటారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, ఉద్యమకారుడు, ములుగు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కుసుమ జగదీశ్ కుటుంబానికి కేసీఆర్ అండగా నిలిచారు. పార్టీలో మొదటి నుంచి క్రియాశీలకంగా వ్యవహరించిన కుసుమ జగదీశ్ రెండేళ్ల క్రితం అనారోగ్యంతో కన్నుమూశారు. జగదీశ్ కుమార్తె సుకీర్తి మెడిసిన్ చదవడానికి ప్రయత్నిస్తున్న విషయం గురించి కేసీఆర్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్నారు. ఆమె మెడిసిన్ చదవడానికి అవసరమైన ఫీజు చెక్కును శు క్రవారం ఎర్రవెల్లి నివాసంలో సుకీర్తికి అందజేశారు. మంచిగా చదువుకోవాలని, ఆమె కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని సుకీర్తిని ఆశీర్వదించారు. సుకీర్తితో పాటు మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ , మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, ములుగు బీఆర్ఎస్ శ్రేణులు కేసీఆర్‌ను కలిశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పార్టీ కార్యకర్తల పట్ల చూపే ఆదరణకు ఈ సంఘటన ఒక నిదర్శనమని ఆ పార్టీ నేతలు తెలిపారు. కుసుమ జగదీశ్ కుటుంబానికి అధినేత అందించిన ఈ ఆర్థిక సహాయం ఆ కుటుంబంలో కొత్త వెలుగును నింపిందని బీఆర్ఎస్ నేతలు పేర్కొన్నారు.

# బాసరలో వసంతపంచమి వేడుకలు
## చిన్నారులకు జోరుగా అక్షరాభ్యాసాలు
## పట్టువస్త్రాలు సమర్పించిన శైలజారామయ్యర్



నిర్మల్,**జనవరి 23ప్రజావినికిడి,** బాసర జ్ఞాన సరస్వతి ఆలయంలో వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎండోమెంట్ ప్రత్యేక కమిషనర్ శైలజారామయ్యర్ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆమెతో పాటు జిల్లా కలెక్టర్ తదితరులు ఆలయానికి చేరకుని వసంతపంచమి ఉత్సవాల్లో పాల్గొన్నారు. బిజెపి పక్ష నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి తదితరులు కూడా పాల్గొన్నారు. ఉదయం ఆలయం చేరుకున్న శైజలారామయ్యర్‌కు ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. శ్రీ జ్ఞాన సరస్వతీదేవిని దర్శించుకునేందుకు శుక్రవారం తెల్లవారుజాము నుంచే భక్తులు తరలివచ్చారు. దీంతో ఆలయంలో రద్దీ నెలకొంది. క్యూలైన్లలో బారులు తీరారు. చిన్నారులకు అక్షరాభ్యాసం కోసం పెద్ద ఎత్తున తల్లిదండ్రులు కూడా తరలివచ్చారు. అమ్మవారి సన్నిధిలో చిన్నారులతో అర్చకులు అక్షరాభ్యాసం చేయించారు. వసంత పంచమి సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. తెల్లవారుజామున 1.30 గంటలకు శ్రీ జ్ఞాన సరస్వతీదేవి, మహాలక్ష్మి, మహాకాళి అమ్మవార్లకు అభిషేకంతో పాటు మంగళవాయిద్య సేవ, సుప్రభాత సేవ, అభిషేకం నిర్వహించారు. వేకువజామున జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈవో అంజనాదేవి, సీఐ కిరణ్, ఎస్సై నవనీత్‌రెడ్డి ఏర్పాట్లు చేశారు. దర్శనానికి వచ్చే భక్తులకు దేవస్థానం తరఫున పాలు, బిస్కెట్లు పంపిణీ చేశారు. తెల్లవారు జామునుంచే ప్రత్యేక అక్షరాభ్యాసం, కుంకుమార్చన పూజలు మొదలయ్యాయి. వేకువ జామునుంచే భక్తుల రద్దీ కొనసాగుతోంది. గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకున్నారు.

# ప్రజా సమస్యలపై స్పందిస్తున్న కేటీఆర్‌పై కేసులు కక్ష సాధింపే

## -మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాడికొండ రాజయ్య

**స్టేషన్ ఘన్పూర్/జనవరి 23ప్రజావినికిడి,**
ప్రజా సమస్యలపై స్పందిస్తున్న కేటీఆర్‌పై కేసులు కక్ష సాధింపే అని తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాడికొండ రాజయ్య అన్నారు. స్టేషన్ఘన్పూర్ డివిజన్ కేంద్రం లో ఏర్పాటుచేసిన విలేకరులసమావేశంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య మాట్లాడు తూ కేటీఆర్‌పై కేసులు కక్షసాధింపే అని, ఆధారా లు లేకుండా ఏసీబీ, ఈడీ, సిట్ కేసులు రేవంత్ రెడ్డి వెకిలి చేష్టలు ఆపాలని, ఇచ్చిన హామీలను మరిచి డైవర్షన్ పాలిటిక్స్, ఫోన్ ట్యాపింగ్‌పై ప్రభుత్వం సమాధానం చెప్పాలని అన్నారు.



తెలంగాణను చంద్రబాబు కాళ్ల ముందు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని, హామీలు నెరవేర్చే వరకు బీఆర్ఎస్ పోరాటం ఆగదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు.గత నాలుగు నుంచి ఐదు రోజులుగా సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం ప్రజలనుతప్పుదోవ పట్టించే వెకి లి చేష్టలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. తుగ్లక్ పాల నను తలపించే విధంగా వివిధ కోణా ల్లో హామీలు ఇస్తూ, ఇచ్చిన హామీలను అమలు చేయలేక డ్రామాలడుతున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం రెండున్నర సంవత్సరాలు పూర్తి చేసు కున్నప్పటికీ ఇంకా మిగి లిన రెండున్నర సంవత్స రాల్లో ప్రజలకు ఇచ్చిన మాటలను నెరవేర్చాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందన్నారు. ఏఐసీ సీ అధ్యక్షులు ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వంటి నాయకులు తెలం గాణ ప్రజలను నమ్మించి ఓట్లు దండు కున్నారని, ఇప్పుడు ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారన ఆరోపించారు. కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ, ప్రశ్నించే గొంతుకులను బెదిరిస్తున్నారు. ప్రత్యేకంగా బీఆర్ ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌పై ఆధా రాలు లేకుండా ఏసీబీ, ఈడీ, సిట్ కేసులు పెట్టి రాజకీయ వేధింపులకు పాల్పడుతున్నారని అన్నారు. ఇలాంటి చర్యలతో కాంగ్రెస్ ప్రభుత్వం రాక్షస ఆనందం పొందుతోందని మండిపడ్డారు. సిట్ కేసులు కేవలం ఆరోపణలకే పరిమి తమని స్పష్టం చేశారు.

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఉన్న డీజీపీ గత ప్రభుత్వ హయాంలో జరిగిన ట్యాపింగ్ వ్యవహారంలో కీలక పాత్ర పోషించారని ఆరోపిస్తూ, అలాంటి వ్యక్తికి ఇప్పటి వరకు ఎందుకు నోటీసులు ఇవ్వలేదని ప్రశ్నించా రు. దేశద్రోహానికి సమానమైన ట్యాపింగ్ వ్యవహా రాల్లో పాల్పడినవారికి శిక్ష పడాల్సిందే నన్నారు.రేవంత్ రెడ్డి అతి ఉద్రేకంతో మాట్లాడుతూ తన నిజ స్వరూపాన్ని బయ టపెడుతున్నారని, తెలం గాణను చంద్రబాబు కాళ్ల ముందు ఉంచే ప్రయ త్నంచేస్తున్నారని రాజయ్యవిమర్శించారు.ఆంధ్రా కు అవసరమై నన్ని నీళ్లు ఇస్తానని మాట్లాడటం సిగ్గుచేటన్నారు. ఓటుకు నోటు కేసు లో తనను అరెస్ట్ చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ, ఆ తరువా త సోషల్ మీడియాను ఉపయోగించి రాజకీయం గా ఎదిగి, ఇప్పుడు ఇతరులపై కేసులు పెట్టి జైలుకు పంపిస్తున్నారని ఆరోపించారు. వ్యక్తిగత విషయాలపై జీవోలు తీసుకురావడం ప్రజాస్వా మ్యానికి విరుద్ధమన్నారు. రెసి డెన్సీ పాఠశాలల్లో 106మంది విద్యార్థులు మరణించడం ప్రభుత్వ వైఫ ల్యానికి నిదర్శనమని, తిండి, మౌలిక సదుపాయాల లేమితో విద్యా ర్థులు అరిగోస పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో డ్రైవర్ల మరణాలు, రైతులకు యూరియా అంద కపోవడంవంటి సమస్యలపై ప్రభుత్వం స్పందించ కపోవడం బాధాకరమన్నారు. పింఛన్లు, నిరుద్యో గ భృతి, తులా బంగారం, భీమా వంటి ఎన్నికల హామీల ను అమలు చేసే వరకు బీఆర్ఎస్ పోరా టం ఆగదని స్పష్టం చేశారు. దోషులను శిక్షించే వరకు, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు తమపోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. డైవర్షన్ పాలిటిక్స్ మానుకొని ప్రజాపాలనపైదృష్టి పెట్టాలని, కేసులు, సిట్ విచారణలతో కాలయాప న చేయకుండా ప్రజలకు న్యాయం చేయాలని రాజయ్య డిమాండ్ చేశారు.మున్సిపల్ కేంద్రంలో నేడు నిర్వహించే బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాల ని కోరారు. శివునిపల్లిలోని పద్మావతి కన్వెన్ష న్లో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహి స్తున్నారని, ఈసమావేశానికి ముఖ్య అతిథులు గా మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు, జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్రెడ్డి,ఎమ్మెల్సీ పోచం పల్లి శ్రీనివాస్ రెడ్డి హాజరవు తారని పేర్కొన్నారు. మున్షిపాలిటీ పరిధిలోని 18వార్డుల ఇన్ చార్జిలు, కన్వీనర్లు, కో కన్వీనర్లు, ముఖ్య నాయకులు, మహిళలు, నాయకులు, పార్టీ శ్రేణులు, ఆశావా హులు హాజరు కావాలని కోరారు.

# ఆ ఏడు కేసులేవో తెలియజేయండి

### సిట్ ప్రతిష్ఠ, విశ్వసనీయతను దెబ్బతీసేందుకు..

### దర్యాప్తును ప్రభావితం చేసేందుకే ఆరోపణలు

### ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు సజ్జనార్ నోటీసులు



హైదరాబాద్,**:జనవరి 23ప్రజావినికిడి,** : రిటైర్డ్ ఐపీఎస్ అధికారి, బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తనపై చేసిన వ్యాఖ్యలపై హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్, సిట్ చీఫ్ వీసీ సజ్జనార్ తీవ్రంగా స్పందించారు. ఆయన ఆరోపించినట్లు తనపై ఉన్న ఏడు కేసులేవో తెలపకపోతే చట్టపరమైన చర్యలుంటాయని హెచ్చరించారు. ఈమేరకు శుక్రవారం ప్రవీణ్ కుమార్‌కు నోటీసులు జారీ చేశారు. ప్రవీణ్‌కుమార్ శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. సిట్ చీఫ్‌పై ఏడు క్రిమినల్ కేసులు నమోదయినట్లు ఆరోపించారని నోటీసుల్లో పేర్కొన్నారు. అంతేకాకుండా సిట్ చీఫ్‌పై విచారణకు మరో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలని ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేసినట్లు సజ్జనార్ తన నోటీసులో స్పష్టం చేశారు. అయితే ఈ వ్యాఖ్యలు ఆధారాలు లేనివి, బాధ్యతారహితమైనవి, పరువు నష్టం కలిగించేవని నోటీసుల్లో పేర్కొన్నారు. అవి సిట్ ప్రతిష్ఠను, విశ్వసనీయతను దెబ్బతీయడమే కాకుండా, ప్రస్తుత దర్యాప్తును ప్రభావితం చేసేలా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. తనపై మోపిన ఆరోపణలకు సంబంధించి ఆ ఏడు కేసులు ఏ నేరంలో, ఏ స్టేషన్‌లో, ఏయే సెక్షన్ల కింద నమోదయ్యాయో, ఒకవేళ నమోదయితే వాటి పూర్తి వివరాలు రెండు రోజుల్లో తప్పనిసరిగా తెలియజేయాలని స్పష్టం చేశారు. లేకపోతే పరువు నష్టం, 'క్రిమినల్ ఇంటిమిడేషన్' సహా తగిన సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దీనివల్ల కలిగే న్యాయపరమైన పరిణామాలకు ప్రవీణ్‌కుమారే పూర్తిగా బాధ్యత వహించాలని సజ్జనార్ తన నోటీసుల్లో పేర్కొన్నారు.ం

# రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యం: కోమటిరెడ్డి

హైదరాబాద్,**:జనవరి 23ప్రజావినికిడి,**
తెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే తమ లక్ష్యమని, ఇందుకోసం సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తమ ప్రభుత్వం 'తెలంగాణ రైజింగ్-2047' అనే స్పష్టమైన విజన్‌తో పనిచేస్తోందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఐటీ, ఫార్మా రంగాలను ప్రోత్సహిస్తున్నామని, ఇటీవల జరిగిన భారత్ గ్లోబల్ సమ్మిట్‌లో 5.75 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించామన్నారు. శుక్రవారం హైటెక్స్‌లో జరిగిన 'ఏస్‌టెక్ హైదరాబాద్-2026' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏస్ టెక్ కార్యక్రమం కేవలం ఎగ్జిబిషన్ మాత్రమే కాదని, కొత్త టెక్నాలజీలు, కొత్త అవకాశాలు, ఆలోచనలపై ఇక్కడ చర్చలు జరుగుతాయన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు పక్కా

### మంత్రి వివేక్ వెంకటస్వామి ధీమా



సంగారెడ్డి,**:జనవరి 23ప్రజావినికిడి,:** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు పక్కా అని ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చా ర్జి మంత్రి గడ్డం వివేక్వెంకటస్వామి ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ బై పోల్, సర్పంచ్ ఎన్నికల తర్వాత పార్టీ శ్రేణుల్లో కొత్త జోష్ వచ్చిందన్నారు. పటాన్ చెరు నియోజకవర్గం ముత్తంగి, జిన్నారంలో మంత్రి పర్యటించారు. ఇస్నాపూర్, ఇంద్రేశం, గుమ్మడిదల, జిన్నారం, గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. నియోజకవర్గంలో గ్రూపు రాజకీయాలు లేవని, తాను చేయించిన సర్వేలో పార్టీ తప్పక విజయం సాధిస్తుందని తేలిందన్నారు. అభ్యర్థుల ఎంపిక సక్రమంగా జరగాలన్నారు. టికెట్ రాని వారు నిరాశ చెందవద్దని, అలాంటి వారికి భవిష్యత్తులో అవకాశాలు ఉంటాయని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ హయాంలో కాంగ్రెస్ కార్యకర్తలు చాలా ఇబ్బందులు పడ్డారని, అందరూ కలిసి పార్టీ అభ్యర్థులను గెలిచింపుకోవాలన్నారు. కొత్త రేషన్ కార్డుల ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్న మంత్రి.. ఇండ్ల విషయంలో గత ప్ర భుత్వం ప్రజల్ని మోసం చేసిందని విమర్శించా రు. ప్రజల దగ్గరకు వెళ్ళినప్పుడు 6 గ్యారంటీల గురించి వివరించాలన్నారు. మహిళలకుకు పెట్రోల్ బంకులు శాంక్షన్ చేయిస్తామన్నారు. ఎదుటి పార్టీ విమర్శలకు గట్టి కౌంటర్అవ్వాలని సూచించారు. పఠాన్ చెరులో పోల్ మేనేజమెంట్ సరిగా లేక ఓడిపోయామన్నారు. కార్మికుల వైపే కాంగ్రెస్ పార్టీ ఉందని చెప్పారు.

# ప్రయాణం కన్నా..ప్రాణం ముఖ్యం

## కుటుంబ సభ్యుల భద్రతను దృష్టిలో ఉంచుకోవాలి -జాగ్రత్తగా వాహనాలు నడపాలి

### సైబరాబాద్ సిపి ఆధ్వర్యంలో హెల్మెట్లు పంపిణీ




హైదరాబాద్,**జనవరి 23ప్రజావినికిడి,:**
మానవ ప్రాణం అమూల్యమైనదని, ప్రతీఒక్కరూ తమ ప్రాణాలతో పాటు తమపై ఆధారపడి ఉన్న కుటుంబ సభ్యుల భద్రతను దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తగా వాహనాలు నడపాలని సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ అన్నారు. 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా బసంతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈరోజు కూకట్ పల్లి రంగధాముని/ ఐడీఎల్ చెరువు వద్ద సైబరాబాద్ సీపీ సిబ్బందితో కలిసి హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులను సీపీ అభినందించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. 'స్టార్ట్ ఎర్లీ ? గో స్లోలీ రీచ్ సేఫ్లీ' అనే నినాదాన్ని అందరూ ఆచరించాలన్నారు. రోజురోజుకూ పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు అనేక కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తున్నాయని ఈ ప్రమాదాలు తగ్గించడమే 'అరైవ్ అలైవ్' కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత రోడ్డు ప్రమాదాలకు గురవుతున్న నేపథ్యంలో.. ఈ తరహా అవగాహన కార్యక్రమాలు అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రతీఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలన్నారు. సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో జనవరి 13 నుంచి 23 వరకూ 'అరైవ్ అలైవ్' కార్యక్రమాలు నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమాలను వివిధ విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, గేటెడ్ కమ్యూనిటీలు, ఇతర ప్రాంతాల్లో ప్రజలందరినీ భాగస్వాములుగా చేసుకుంటూ నిర్వహించారు. సాధారణ ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు ఈ కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కొండపూర్ ఆర్టీఓ ఆఫీసులో నిర్వహించిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో సైబరాబాద్ జాయింట్ సీపీ ట్రాఫిక్ డాక్టర్ గజరావు భూపాల్, మాట్లాడుతూ.. మానవ తప్పిదాల వల్లే ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ముఖ్యంగా అతివేగం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, రాంగ్ రూట్ డ్రైవింగ్, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం వల్ల అనేక కుటుంబాలు నష్టపోతున్నాయన్నారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించడం, వేగ పరిమితులు పాటించడం వంటి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని సూచించారు.

బాలానగర్‌లో హెచ్ఏఎల్ కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన 'అరైవ్ అలైవ్'లో భాగంగా కూకట్ పల్లి డీసీపీ రితీరాజ్, ఐపీఎస్., మాట్లాడుతూ.. మైనర్ డ్రైవింగ్, మద్యం సేవించి డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ వంటి నిర్లక్ష్య చర్యలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతీ ఒక్కరూ క్షేమంగా ఇంటికి చేరాలన్నదే' మా లక్ష్యమన్నారు. మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ సాయి మనోహర్ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ముఖ్య ఉద్దేశమన్నారు. ఓవర్ స్పీడింగ్ ప్రమాదకరమన్నారు. 20 కిలోమీటర్ల స్పీడ్ లిమిట్ ఉన్న దగ్గర 40 కిలోమీటర్ల స్పీడ్, 40 ఉన్న చోట 60 కిలోమీటర్ల వేగం, 100 కిలోమీటర్ల స్పీడ్ వెళ్లడం ప్రమాదాలకు కారణమన్నారు. కూకట్పల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో నిర్వహించిన 'అరైవ్-అలైవ్' కార్యక్రమంలో భాగంగా విలేకరుల సమావేశంలో ట్రాఫిక్ డీసీపీ ఎ రంజన్ రతన్ కుమార్ మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిబంధనలు మన కోసమే ఉన్నాయని, రోడ్డుపైకి వచ్చాక కుటుంబాన్ని గుర్తు చేసుకుని ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ నెమ్మదిగా వెళ్లాలన్నారు. అరైవ్-అలైవ్ కార్యక్రమంలో భాగంగా కాలేజీలు, ఆటో టాక్సీ డ్రైవర్లకు, ప్రజలకు కూడళ్ల వద్ద ట్రాఫిక్ పై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘనలతో ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. కూకట్ పల్లి లో ఎన్ఎస్ఆర్ గార్డె÷న్స్ లో బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి మాట్లాడుతూ.. రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ ప్రమాదాలను అరికట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. ఫోన్ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనం నడపడం, రాంగ్ సైడ్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్, హెల్మెట్ పెట్టుకోకపోవడం వంటి నిర్లక్ష్యపు చర్యలే ప్రమాదాలకు ప్రధాన కారణాలన్నారు. ప్రజలు ట్రాఫిక్ నిభందానాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. మాదాపూర్ లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్లో నిర్వహించిన అరైవ్ అలైవ్ సమావేశంలో ఏసీపీ శ్రీధర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ ప్రమాదాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రఅందరిపై ఉందన్నారు. వాహనదారులు బాధ్యతగా డ్రైవింగ్ చేసినప్పుడే ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందన్నారు. మేడ్చల్ ట్రాఫిక్ ఏసీపీ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. పిల్లలు, యువత మహిళల ద్వారా కుటుంబంలో రోడ్డు భద్రతకు సంబంధించిన నిబంధనలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. సూరారంలోని నార్త్ సిటీ పాఠశాలలో రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసర చన, రోడ్డు భద్రతపై క్విజ్ పోటీలను నిర్వహించారు. మియాపూర్ లోని విశ్వనాథ్ గా÷-డ్గ÷న్ లో మియాపూర్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా కూకట్ పల్లి ఏసీపీ రవికిరణ్ రెడ్డి మాట్లాడుతూ.. కూకట్ పల్లి, మాదాపూర్, దుండిగల్, గండిమైసమ్మ చౌరస్తా, కేపీహెచ్‌బీ కాలనీలలో బ్లాక్ స్పాట్‌లలో క్షేత్రస్థాయి పరిశీలించామన్నారు. కొండాపూర్ మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్ శ్రీను బాబు మాట్లాడుతూ, 'పాదచారులు తప్పనిసరిగా జీబ్రా క్రాసింగ్ వద్దనే రోడ్డు దాటాలన్నారు. కొండాపూర్ ఆర్టీఓ ఇన్‌స్పెక్టర్ కృష్ణవేణి మాట్లాడుతూ.. వాహనం ఉపయోగించే ముందు, అన్ని అనుమతులు, అవసరమైన పత్రాలు సిద్ధం చేసుకోవడం ముఖ్యమన్నారు. హెల్మెట్ ధరించడం, డ్రైవింగ్ లైసెన్స్ పొందడం అనేవి తప్పనిసరి ప్రాధాన్యత కావాలన్నారు. పిల్లలకు చిన్నప్పటి నుంచే మోటార్ ట్రాన్స్ పోర్ట్ నియమాలు గురించి అవగాహన కల్పించాలని సూచించారు. పోలీసు అధికారులు వివిధ కార్యక్రమాలు లో భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో పలు పాఠశాలల్లో క్విజ్, రంగోలి, వ్యాసరచన పోటీల ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. హెల్మెట్లు పంపిణీ, ప్రతిజ్ఞలు, బాధితుల గాథల ద్వారా ప్రజలకు మరింత స్ఫూర్తినిచ్చే వివిధ కార్యక్రమాలు నిర్యాహించారు.

# హోరాహోరీగా సీఎం కప్ రెండో విడత

### గ్రామీణ స్థాయి పోటీలు విజయవంతం

### మండల పోటీలకు రంగం సిద్ధం



హైదరాబాద్,**జనవరి 23ప్రజావినికిడి,**
తెలంగాణ ప్రభుత్వ క్రీడా శాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్?2025 రెండో విడతలో భాగంగా మొదటి అంచె గ్రామీణ క్రీడా పోటీలు విజయవంతంగా ముగిశాయి. అన్ని మండల కేంద్రాల్లో ఉత్సాహభరితంగా టార్చ్ రిలేలు నిర్వహించిన అనంతరం, జనవరి 17 నుంచి 22 వరకు రాష్ట్రవ్యాప్తంగా 3105 క్లస్టర్లలో గ్రామీణ స్థాయి పోటీలు నిర్వహించారు. గ్రామీణ స్థాయిలో ప్రతిభ చూపిన క్రీడాకారులు ఇప్పుడు జనవరి 28 నుంచి 31 వరకు జరగనున్న మండల స్థాయి పోటీలకు సిద్ధమవుతున్నారు. గత సంవత్సరం నిర్వహించిన సీఎం కప్?2024 పోటీల్లో దాదాపు మూడు లక్షల మంది యువ క్రీడాకారులు పాల్గొనగా, ఈ ఏడాది ఇప్పటివరకు రెండు లక్షల 65 వేల మందికి పైగా క్రీడాకారులు ఆ÷-లనైన్‌లో నమోదు చేసుకున్నారు. జిల్లా స్థాయి పోటీలు పూర్తయ్యి రాష్ట్ర స్థాయి పోటీలు ప్రారంభమయ్యేలోపు ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. సీఎం కప్ పోటీలకు సాంకేతిక సహకారంగా ఏఐ చాట్‌బాట్, వాట్సాప్ చాట్, ప్రత్యేక వెబ్‌సైట్, అలాగే క్రీడాకారుల సందేహాల నివృత్తికి 24 గంటల ఫోన్ లైన్లు అందుబాటులో ఉంచడం ద్వారా సమర్థవంతమైన సమాచార సమన్వయం జరుగుతోందని పేర్కొన్నారు. దీనివల్ల మరింత మంది క్రీడాకారులు పోటీలకు నమోదు చేసుకునే అవకాశం ఉందన్నారు. గ్రామ స్థాయి పోటీల నిర్వహణలో వ్యాయామ ఉపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్లు, అలాగే మండల స్థాయి వివిధ శాఖల అధికారుల సమన్వయంతో పోటీలు సజావుగా ముగిశాయని అధికారులు తెలిపారు. ఇదే ఉత్సాహంతో మండల స్థాయి పోటీలను కూడా విజయవంతంగా నిర్వహిస్తామని వారు వెల్లడించారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక



# మహిళా శక్తికి ఐద్వా చిరునామా కావాలి !

**జనవరి 23ప్రజావినికిడి,**
మహిళలు అన్ని రంగాల్లో విప్లవం, విజయాలు సాధిస్తున్నా ఇంకా ఎక్కడో లోటు కనిపిస్తూనే ఉంది. నేటికీ మహిళలు భారతదేశంలో స్వేచ్ఛగా తిరగలేని దుస్థితలోనే ఉన్నారు. ధైర్యంగా ఒంటరిగా వెళ్లలేని పరిస్థితులు నేటికీ ఉన్నాయి. బట్టల విషయంలో ఇటీవల నటుడు శివాజీ చేసిన ఓ వ్యాఖ్యపై రచ్చ చేశారే తప్ప..అందులో నిజమెంత అన్నది మహిళలే ఆలోచించలేకపోయారు. అంగాంగ ప్రదర్శన, కురచ బట్టలు, అర్థనగ్న ప్రదర్శన వంటివన్నీ ఏ స్వేచ్ఛ కిందకు వస్తాయో చెప్పాలి. యత్ర నార్యంతు పూజ్యతే....అన్న నానుడిని తుంగలో తొక్కాం. ప్రధానంగా మృగసామ్రాజ్యం ఇంకా నడుస్తోంది. ఈ సమాజం మారాలంటే ఇంకొంత కాలం పడుతుంది. అందుకు మనమంతా పోరాడాలి. మహిళలను, చిన్నపిల్లలను గౌరవించే దాకా పోరాడాలి. వారికి రక్షణ కల్పించే వరకు పోరాడాలి. వారు స్వేచ్ఛగా తిరగగలిగే పరిస్థితులు వచ్చే వరకు పోరాడాలి. ఇవన్నీ కూడా సమిష్టి పోరాటాలతోనే సాధ్యం అవుతాయి. పనిప్రదేశాలు, ఉద్యోగాలు, బస్సులు, రైళ్లు, రాజకీయ పార్టీలు, సినిమాలు.. విద్యారంగం..ఇలా ఒక్కటేమిటి అన్ని చోట్లా మృగాళ్ల పెత్తనమే తప్ప ఆడ పెత్తనం కానరావడం లేదు. నేటి పాలనలో మహిళలు అనేక రకాల సమస్యలు ఎదుర్కొంటున్నారు. పోరాడి సాధించుకున్న హక్కులన్నీ కాలరాయబడుతున్నాయి. పాలనారంగంలో మహిళలు అక్కడక్కడా ఉంటున్నా న్యాయం దక్కడం లేదు. మమతా బెనర్జీ లాంటి మహిళ పాలనలో ఉన్న బెంగాల్లో కూడా నిత్యం అత్యాచారాలు సాగుతున్నాయి. ఇలాంటి వాటిపై మమతా బెనర్జీ పోరాడడం లేదు. తన పాలనలో మహిళలను సురక్షితంగా ఉన్నారని ధైర్యంగా చెప్పలేక పోతున్నారు. అంటే మహిళలకు అధికారం అప్పగించినా దానిని సరిగా వినియోగించడం లేదని సగటు మహిళ అర్థం చేసుకోవాలి. ఎంత ఎదిగినా పురుషాధిక్యం పోవడం లేదు. ఎందుకనే కారణాలను వెతకాలి. వాటిపై పోరాడాలి. స్త్రీలను మళ్లీ ఇంటికే, వంటింటికే పరిమితం చేసే ఆలోచన నుంచి బయటపటడం లేదు. లైంగిక దాడులకు గురిచేస్తున్నారు. రక్షణ కరువైన సమాజంలో బతుకుతున్నారు. ఇటువంటి నేపథ్యంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా అఖిల భారత మహాసభలు ఈ నెల 25 నుండి పోరాటాల గడ్డ తెలంగాణలో జరగబోతున్నాయి. తన భవిష్యత్ కర్తవ్యాలు రూపొందించుకోబోతున్న ఈ సభల సందర్భంగా ఐద్వా ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఎంతసేపు మనువాదం అంటూ తిట్టి పోసుకోవడం మానాలి. అసలు మనువాదం అంటే ఈ సమాజానికి తెలియదు. తెలిసిందల్లా ఆడవాళ్లను అణచివేయడం. దీనిపై ఐద్వా చర్చించాలి. అన్నింటికన్నా ముందు.. మహిళలను ఐద్వా గొడుగు కిందకు తీసుకుని వచ్చి ఉద్యమించాలి.ఇదేదో లెఫ్ట్ పార్టీల మహిళా సంఘం అన్న భావన నుంచి బయటపడేయాలి. హైదరాబాద్ నగరంలో ఐద్వా ఆలిండియా మహాసభలు జరగబోతున్న వేళ...ప్రస్తుత సమాజం ఎదుర్కొంటున్న సమస్యలు చర్చించాలి. అంటే మహిళా సమాజం ఎదుర్కొంటున్న సమయలను చర్చించాలి. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ మహాసభలకు అత్యంత ప్రాధాన్యం వుంది. ఇప్పుడు మహిళా




లోకానికి చాలా అవసరమైన సూచనలు, సలహాలు చేయాల్సిన అవసరం ఐద్వాపై ఎక్కువగా ఉంది. మహిళల్లోనూ కలువివక్ష ఉంది. వర్ణ వివక్ష ఉంది. మహిళలంతా ఒక్కటే అన్న భావన నేటికీ రాలేదు. అందుకే మహిళల గొంతు ఇంకా బలంగా వినిపించాల్సిన అవసరం ఎంతో ఉంది. ఇంట్లోనే కాదు సమాజంలో కూడా కలసికట్టుగా నినదించే స్థాయికి రావాలి. అంతా కలిసి ఐక్యంగా ఉండేందుకు అవగాహన పెంచుకోవడమే కాకుండా, సమస్యలపై పోరాడే శక్తి ఉందని నిరూపించాలి. ఈ మహాసభలు అలాంటి ఉత్సాహాన్ని ఇస్తాయని సగటు మహిళకు ధైర్యం ఇచ్చేలా చేయాలి. ఎందుకంటే దేశ వ్యాప్తంగా అనేక అంశాలపై ఎన్నో పోరాటాలు చేసిన చరిత్ర ఐద్వాకు ఉంది. అసంఘటిత రంగంలో స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్యలపై అనేక పోరాటాలు చేశారు. అవన్నీ ప్రేరణగా ముందుకు సాగాల్సిన గురుతర బాధ్యత ఐద్వా మీద ఉంది. ఎందుకంటే సోషల్ మీడియా పెరిగిన తర్వాత మహిళల హక్కులు దుర్వినియోగం అవుతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో ఐద్వా బాధ్యత తీసుకోవాలి. మహిళలను అశ్లీలంగా చూపే సినిమా సన్నివేశాలపై పోరాడాలి. సోషల్ మీడియాలో స్త్రీ వ్యక్తిత్వ హననం జరగకుండా నిలబడాలి. సమస్య ఏదైనా ఐద్వా పోరాడుతుందన్న సందేశం రావాలి. ఎందుకంటే వివిధ రంగాల్లో ఉన్న మహిళలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. తమ తరపున మాట్లాడే వాళ్లు లేక చాలా మంది మహిళలు ఒంటరిగా బాధపడుతున్నారు. అలాంటి వారికి ఐద్వా గొంతుక కావాలి. ఎంత పురోగతి సాధించినా మహిళలంటే సమాజంలో చిన్నచూపు ఉంది. ముఖ్యంగా కుటుంబ వ్యవస్థలో మార్పు రావాల్సిన అవసరం ఉంది. అలాగే నేడు కులాలు, మతాల పేర మనుషులను చీల్చుతున్నారు. అందులో మహిళలు ఎక్కువగా బలైపోతున్నారు. కనుక ప్రస్తుత పరిస్థితుల్లో ఐద్వా కృషి మరింత పెరగాల్సిన అవసరం ఉంది. తెలంగాణ సాయుధ పోరాటంలో ఎంతో మంది రైతు మహిళలు తుపాకీ చేతబట్టి పోరాడటమే గాకుండా, అలనాటి వర్గ పోరాటాల్లో ముందు నిలిచిన వీరనారి ఐలమ్మలను కన్న నేల ఇది. సమాజం విముక్తితోనే స్త్రీ విముక్తి ముడిబడి ఉందన్న లక్ష్యం రావాలి. మహిళను ఇంకా వంటిమనిషిగా, విలాసవస్తువుగా చూసే దౌర్భాగ్యం పోవాలంటే ఐద్వా పోరాటాలు మరింత పదునుదేలాలి. 33 శాతం మహిళ రాజకీయ రిజర్వేషన్లు హక్కుగా తక్షణం అమల్లోకి వచ్చేలా పోరాడాలి. పార్లమెంటులో మహిళల ప్రాతినిధ్యం, ప్రాధాన్యం పెరగాలి. అందుకోసం పోరాటం చేయాలి. కేవలం చదువుకున్న కార్పోరేట్ మహిళలకు అధికారం వస్తే సరికాదు...నిమ్న, బడుగు బలహీన వర్గాల మహిళల చేతికి అధికారం దక్కాలి. సామాజిక న్యాయ పోరాటాంలోనూ మహిళల ఐక్యతను బలంగా చాటాలి. స్త్రీని వంటగదికి, సంతాన ఉత్పత్తికి, పురుషునికి సేవ చేసే సేవకురాలిగా పరిమితం చేయాలని చూస్తున్న ఈ సమాజంపై తిరుగుబాటు రావాలి. అభ్యుదయ ఆలోచనలతో ప్రజా ఉద్యమాలు నిర్మించవలసిన అవసరం ఉన్నదని గుర్తించి ఐద్వా విస్తృతంగా తన పరిధిని పెంచుకుని ప్రతి మహిళకు గొడుగు కావాలని ఆశిద్దాం.

# నేతాజీకి ప్రధాని మోడీ ఘన నివాళి

## ధైర్యసాహసాలకు నేతాజీ నిదర్శనమని వ్యాఖ్య

న్యూఢిల్లీ, **జనవరి 23ప్రజావినికిడి,**
స్వాతంత్య్ర సమర యోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతిని పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం నివాళులు అర్పించారు. భయమెరుగని నాయకత్వానికి, అచంచల దేశభక్తికి నేతాజీ ప్రతీక అని కొనియాడారు. ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ధైర్యసాహసాలు, పట్టుదలకు నేతాజీ సుభాష్ చంద్రబోస్ ప్రతీక అని, దేశానికి ఆయన సేవలు అనితరసాధ్యమని ప్రధాని మోదీ ప్రశంసించారు. ఆయన జయంతిని యావత్ దేశం పరాక్రమ్ దివస్‌గా జరుపుకుంటోందని అన్నారు. అచంచల దేశభక్తికి, భయమే తెలియని నాయకత్వ పటిమకు అసలైన ప్రతీకగా నిలిచే నేతాజీ రాబోయే తరాలకు స్ఫూర్తిగా నిలుస్తారని కొనియాడారు. నేతాజీ



సుభాష్ చంద్రబోస్ జయంతిని పరాక్రమ్ దివస్‌గా కేంద్ర ప్రభుత్వం 2021లో ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ మరుసటి ఏడాది కేంద్ర ప్రభుత్వం న్యూఢిల్లీలోని ఇండియా గేట్ వద్ద నేతాజీ విగ్రహాన్ని కూడా ఆవిష్కరించింది. ఇక 2023లో అండమాన్, నికోబార్ దీప సముదాయంలోని 21 ద్వీపాలకు పరమ్ వీర్ చక్ర అవార్డు గ్రహీతల పేర్లను ఖరారు చేసింది. ఇదిలావుంటే దశవ్యాప్తంగా నేతాజీకి ప్రజలు నివాళి అర్పించారు.
ఆ మహానుభావుడి ధైర్యసాహసాలను గుర్తు చేసుకున్నారు. ఇకపోతే బ్రెజిల్ అధ్యక్షుడు లుల ద సిల్వాకు స్వాగతం పలకడానికి ఎదురు చూస్తున్నానని ప్రధాని మోదీ పేర్కొన్నారు. వచ్చే నెలలో లుల భారత్‌లో పర్యటించనున్న నేపథ్యంలో మోదీ ఆయనతో మాట్లాడారు. రెండు దేశాల మధ్య ఉన్న సంబంధాలపై ముచ్చటించారు. ఇరు దేశాల మధ్య ఉన్న వ్యూహాత్మక భాగస్వామ్యం సుదృఢంగా సాగుతోందని, వచ్చే ఏడాది నూతన శిఖరాలను అధిరోహిస్తుందంటూ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. రెండు దేశాలూ ట్రంప్ టారిఫ్‌ల బారిన పడడంతో ఈ పర్యటనకు ప్రాధాన్యం ఏర్పడింది.

# సీమ ఎత్తిపోతలతోనే సమస్యకు పరిష్కారం

**శాశ్వత నీటి సౌకర్యం కల్పించాలన్న డిమాండ్**

తిరుపతి, **జనవరి 23ప్రజావినికిడి,**
రాయలసీమకు నీటి హక్కు కల్పించాలనే సంకల్పంతో సాగిన పోతిరెడ్డిపాడు పాదయాత్రకు 40 సంవత్సరాలు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా రాయలసీమకు శాశ్వత నీటి సౌకర్యం కల్పించాలని ÷ాయలసీమ ఎత్తిపోతల పథక సాధన సమితి డిమాండ్ చేసింది. ఇందుకోసం రాయలసీమ ఎత్తిపోతల సాధన సమితిని ఏర్పాటు చేసి, రాయలసీమ అవసరాల కోసం హక్కుగా అందాల్సిన నీటిని సాధించే దిశగా ఉద్యమించాలని నిర్ణయించింది. రాయలసీమ నీటి సమస్యలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, భవిష్యత్తు విధానాలపై సార్థకమైన చర్చకు వేదిక కల్పించాలని తదితర అంశాలను ఇటీవలి సమావేశంలో ఆమోదించారు. 40 ఏళ్ల అనుభవాన్ని దృష్టిలో



పెట్టుకుని ఇటీవల తిరుపతిలో చర్చాగోష్టి నిర్వహించారు. ఈ గోష్టిలో పలు రాజకీయపార్టీలకు చెందిన నాయకులు, సామాజిక మేధావులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం నిలుపుదలపై కేంద్ర ప్రభుత్వం ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. రాయలసీమ డిక్లరేషన్‌పై బిజెపి మౌనం వహించడం వల్ల తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. 2023లో తాగునీటి అవసరాల కోసం జగన్ హయాంలో రూ.3285 కోట్లు అంచనా వ్యయంతో పనులు ప్రారంభిస్తే ఇందులో రూ.1000 కోట్లు ఖర్చు చేశారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రాయలసీమ ఎత్తిపోతల పథకం నిలిపివేసిందన్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకంపై సిఎం చంద్రబాబు నాయుడు ప్రజలకు సమాధానం చెప్పాలని, దీనిపై తెలంగాణ ప్రభుత్వంతో చర్చించి రాయలసీమకు మేలు జరిగే విధంగా నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉభయ రాష్ట్రాల ముఖ్యమంత్రులు వారి రాజకీయ లబ్ధికోసం రాయలసీమ ప్రాంత ప్రజలకు తీరని ద్రోహం, అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. ఈ క్రమంలోనే ÷ాయలసీమ ఎత్తిపోతల సాధన సమితి ఏర్పాటుకు తీర్మానం చేశారు. ఇందులో వైకాపా, సిపిఎం తదితర పార్టీల నేతలు పాల్గొన్నారు.

# చంద్రబాబు పేషీ పేరుతో మోసాలు.. ఇద్దరి అరెస్ట్

**డీఎస్సీలో ఎస్జీటీ పోస్టు ఇప్పిస్తామని రూ.12 లక్షలు వసూలు**
**అనకాపల్లి జిల్లాలో ఇద్దరు నిందితుల అరెస్ట్**
**ప్రధాన నిందితుడు శ్రీనుపై గతంలోనూ చీటింగ్ కేసులు**
**డబ్బులిస్తే ఉద్యోగాలొస్తాయని నమ్మొద్దన్న ఎస్పీ**

**జనవరి 23ప్రజావినికిడి,**
ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో అమాయకులను మోసం చేస్తున్న ముఠాలు పేట్రేగిపోతున్నాయి. ఏకంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పేషీ పేరునే వాడుకుంటూ లక్షలు దండుకుంటున్న ఉదంతం తాజాగా అనకాపల్లి జిల్లాలో వెలుగుచూసింది. డీఎస్సీలో ఎస్జీటీ పోస్టు ఇప్పిస్తామని నమ్మించి ఓ మహిళ నుంచి రూ.12 లక్షలకు పైగా వసూలు చేసిన ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రోలుగుంట మండలానికి చెందిన ఓ మహిళకు ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగం ఇప్పిస్తామని నిందితులు



నమ్మించారు. ప్రధాన నిందితుడు ప్రకాశం జిల్లా నాయుడుపాలెం గ్రామానికి చెందిన ఎర్రగొర్ల శ్రీను కాగా, ఇతనికి విజయవాడకు చెందిన షేక్ సలీం సహకరించాడు. తనకు సీఎం చంద్రబాబు పేషీలో ఉన్నతాధికారులతో సన్నిహిత పరిచయాలు ఉన్నాయని, కచ్చితంగా ఉద్యోగం ఇప్పిస్తానని శ్రీను బాధితురాలిని మభ్యపెట్టాడు. ఇది నమ్మిన సదరు మహిళ నుంచి నిందితులు విడతలవారీగా రూ.12 లక్షలకు పైగా నగదు వసూలు చేసి మోసగించారు.బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిందితులిద్దరినీ అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ.. ప్రధాన నిందితుడు ఎర్రగొర్ల శ్రీను పాత నేరస్తుడని వెల్లడించారు. గతంలో కూడా ఇతను ఎస్సై, లైన్‌మెన్ ఉద్యోగాలు ఇప్పిస్తానని పలువురిని మోసం చేసిన చరిత్ర ఉందని తెలిపారు. ఈ కేసులో ఇంకా ఎవరైనా బాధితులు ఉన్నారా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఎవరైనా ఉద్యోగాల పేరుతో డబ్బులు అడిగితే నమ్మవద్దని, వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ ప్రజలకు సూచించారు.

# నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లిస్తాం

## ఆ తరవాతే ప్రాజెక్ట్ పూర్తి చేసి ప్రారంభిస్తాం

## వెలిగొండ ప్రాజెక్టును పరిశీలించిన మంత్రి నిమ్మల

ఒంగోలు,**జనవరి 23ప్రజావినికిడి,**):
నిర్వాసితులకు నష్టపరిహారం అందించిన తరువాతే, వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. శుక్రవారం వెలిగొండ ప్రాజెక్టు టన్నెల్, ఫీడర్ కెనాల్ పనులను మంత్రి నిమ్మల రామానాయుడు పరిశీలించారు. ఫీడర్ కెనాల్ వెంట నడుచుకుంటూ



లైనింగ్, రిటైనింగ్ వాల్ పనులను పరిశీలించారు. అనంతరం మీడియాతో నిమ్మల.రామానాయుడు మాట్లాడుతూ ?. వారం రోజులలో సిఎం చంద్రబాబు వెలిగొండ ప్రాజెక్టు పనులను స్వయంగా పర్యవేక్షించి, సమీక్ష చేపడతారు అని వెల్లడించారు. రూ.456 కోట్లతో చేపట్టిన ఫీడర్ కెనాల్ లైనింగ్, 5.3 కి.మీ రిటైనింగ్ వాల్ కాంక్రీట్ పనులకు చంద్రబాబు భూమి పూజ చేస్తారని తెలిపారు. ఈ ఏడాది సీజన్ మొదలయ్యేలోగా నల్లమల సాగర్ రిజర్వాయర్ నింపే లక్ష్యంతో పనులు జరుగుతున్నాయన్నారు. 5 ఏళ్ళ జగన్ పాలనలో టన్నెల్-2లో 745 మీటర్లు బెంచింగ్, 705 మీటర్లు లైనింగ్, మాత్రమే చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో 18 నెలల్లోనే 6579 మీటర్ల బెంచింగ్ పనులు, 3644 మీటర్ల లైనింగ్ పూర్తి చేశామన్నారు. గత ప్రభుత్వం 5 ఏళ్ళలో బెంచింగ్ 745 మీటర్లు చేస్తే, కూటమి ప్రభుత్వం లో 18 నెలల్లోనే 6,579 మీటర్లు పూర్తి చేశాం అని చెప్పారు. డిసెంబర్ లో 504 మీటర్లు, జనవరిలో 312 మీటర్లు, మొత్తంగా 816 మీటర్ల లైనింగ్ పనులు చేశామని చెప్పారు. వైసిపి ప్రభుత్వం 5 ఏళ్ళలో చేసిన లైనింగ్ పనిని, తాము 50 రోజుల్లోనే చేసి చూపించామన్నారు. ప్రభుత్వం నుండి అనుమతులు రాగానే టన్నెల్-2లో టిబిఎం మెషిన్ తొలగింపు పనులు మొదలుపెడతామన్నారు. ఫీడర్ కెనాల్ లో 10 క్యూసెక్కుల నీరు వెళ్ళినా గట్లు తెగిపోయి, గ్రామాలు మునిగిపోతాయని నిపుణుల కమిటీ చెప్పినా, వైసిపి ప్రభుత్వం పట్టించుకోలేదు అని అన్నారు. నేడు వెలిగొండ ఫీడర్ కెనాల్ కు చంద్రబాబు భూమి పూజ చేస్తుంటే నాడు పూర్తయినట్లుగా జాతికి అంకితం అంటూ మోసం, దగా చేశారు అని మంత్రి ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం రూ.456 కోట్లతో ఫీడర్ కెనాల్ లైనింగ్, రిటైనింగ్ వాల్ పనులు మొదలుపెట్టి, జూన్ నాటికి పూర్తిచేయబోతుందని ప్రకటించారు. నిర్వాసితులకు నష్టపరిహారం అందించిన తరువాతే, వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామన్నారు. చుక్కనీరు ఇవ్వకుండా, జాతికి అంకితం అంటూ? ప్రకాశం జిల్లా రైతులను మోసం చేసి, జగన్ చరిత్రలో సరిదిద్దుకోలేని తప్పిదం చేశారని మంత్రి నిమ్మల.రామానాయుడు దుమ్మెత్తిపోశారు.

# సరస్వతీ ఆలయాల్లో ప్రత్యేక పూజలు

## బాసర, వర్గల్‌లో జోరుగా అక్షరాభ్యాసాలు

## ప్రత్యేక పూజలు చేపట్టిన భక్తులు

నిర్మల్, **జనవరి 23ప్రజావినికిడి,**దేశవ్యాప్తంగా వసంత పంచమి వేడుకలను భక్తులు ఉత్సాహంగా జరుపుకున్నారు. విద్య, జ్ఞానం, వాక్చాతుర్యానికి దేవతగా పరిగణించే సరస్వతి దేవికి అంకితం చేయబడింది. జ్ఞానం, విద్య, కళలలో విజయం కోరుతూ ప్రజలు సరస్వతి దేవిని పూజిస్తారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, సృజనాత్మక రంగాలలో ఉన్నవారికి చాలా ముఖ్యమైనది. మారుతున్న ఋతువుల ప్రారంభం, వసంతకాలం ఆగమనాన్ని సూచిస్తుంది. వసంత పంచమి నాడు



సరస్వతి దేవిని భక్తగా పూజించడం వల్ల చదువుపై దృష్టి పెట్టడానికి, జీవితంలో సానుకూల మార్పులు వస్తాయని నమ్ముతారు. దీంతో పలు ఆలయాల్లో ముఖ్యంగా అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణలోని బాసర,వర్గల్, ఓయూ క్యాంపస్ తదితర సరస్వతీ ఆలయాల్లో విద్యార్థుల సందడి కనిపించింది. అక్షరాభ్యాసాలకు చిన్నారులు తరలివచ్చారు. నిర్మల్ జిల్లాలోని బాసర శ్రీ జ్ఞానసరస్వతి అమ్మవారి ఆలయంలో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాసర పుణ్యక్షేత్రం. భక్తుల తో కిక్కిరిసిపోయింది. వసంత పంచమి సందర్భంగా అమ్మవార్ల కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారు జామునుంచే ప్రత్యేక అక్షరాభ్యాసం, కుంకుమార్చన పూజలు మొదలయ్యాయి. వేకువ జామునుంచే భక్తుల రద్దీ కొనసాగుతోంది. గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకున్నారు. వివిధ రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అర్ధరాత్రి నుంచి చదువుల తల్లి దర్శనం కోసం భక్తులు వేచి ఉన్నారు. చిన్నారుల అక్షర శ్రీకార పూజలు.. గోదావరి నదిలో భక్తుల పుణ్య స్నానాలు కొనసాగాయి. వసంత పంచమిని పిల్లలకు పాఠశాల విద్య ప్రారంభించడానికి శుభప్రదంగా భావిస్తారు. ఈ రోజున చిన్న పిల్లలకు మొదటిసారి రాయడం నేర్పించడం లేదా విద్యకు సంబంధించిన ఏదైనా కొత్త అడుగు వేయడం శుభప్రదంగా భావిస్తారు. ఈ రోజున పేద పిల్లలకు పుస్తకాలు, నోట్‌బుక్‌లు లేదా పెన్నులు దానం చేయడం కూడా పుణ్యప్రదంగా పరిగణిస్తారు. ఈ క్రమంలో అమ్మవారి ఆలయంలో పెద్ద ఎత్తున అక్షరాభ్యాసాలు సాగాయి.

# బంగ్లాదేశ్ విషయంలో జైషా సంప్రదింపులు




2026 పురుషుల టీ20 ప్రపంచ కప్ కోసం బంగ్లాదేశ్ జట్టు భారత్‌లో పర్యటించకుంటే అంతర్జాతీయ క్రికెట్ మండలి చైర్మన్ జై షా కఠిన చర్యలు తీసుకునే ఆలోచనలో ఉన్నారని ఐసీసీ వర్గాలు తెలిపాయి. ఈ అంశంపై తుది నిర్ణయం తీసుకునే విషయంపై ఐసీసీ చైర్మన్ దుబాయ్ వేదికగా సంప్రదింపులు జరుపుతున్నట్లు వివరించాయి. బంగ్లాలో హిందువులపై నేరాలు పెరిగిన వేళ బీసీసీఐ సూచనతో ఇటీవల బంగ్లా పేసర్ ముస్తాఫిజుర్ రెహమాన్‌ను ఐపీఎల్ 2026 జట్టు నుంచి కేకేఆర్ తొలగించింది. అప్పటినుంచి భారత్‌పై బీసీబీ అక్కసు పెంచుకుంది. తమ ఆటగాళ్లకు భద్రతాపరమైన సమస్యలు ఉన్నాయనీ టీ20 ప్రపంచకప్ మ్యాచ్‌లను భారత్ వెలుపల శ్రీలంకలో నిర్వహించాలని కోరగా ఐసీసీ ఆ అభ్యర్థనను తిరస్కరించింది. భారత్‌లో బంగ్లా జట్టు, మ్యాచ్ వేదికలకు బీసీబీ చెప్పినట్లు ఎలాంటి ముప్పు గుర్తించలేదని ఐసీసీ పేర్కొంది. ఐసిసి విజ్ఞప్తిని తిరస్కరించిన తర్వాత స్పందించిన బీసిబీ చీఫ్ అమీనుల్ ఇస్లాం భారత్‌లో ఆడలేమని మరోసారి తేల్చిచెప్పారు. ఈ నేపథ్యంలో ఐసీసీ చీఫ్ జైషా నిర్ణయం ఏ నిర్ణయం తీసుకుంటారోన్న ఆసక్తి సర్వత్రా నెలకొంది.

# రెండో టీ20లో టీమిండియా సూపర్ విక్టరీ...




న్యూజిలాండ్‌తో జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో టీమిండియా అద్భుతమైన విజయాన్ని నమోదు చేసింది. రాయ్‌పూర్‌లోని షహీద్ వీర్ నారాయణ్ సింగ్ అంతర్జాతీయ స్టేడియంలో జరిగిన ఈ పోరులో కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (82లి), వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ (76) సృష్టించిన విధ్వంసానికి కివీస్ బౌలర్లు చేతులెత్తేశారు. ప్రత్యర్థి నిర్దేశించిన 209 పరుగుల భారీ లక్ష్యాన్ని భారత్ కేవలం 15.2 ఓవర్లలో 3 వికెట్లు మాత్రమే కోల్పోయి ఛేదించింది. ఈ గెలుపుతో 5 మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 2-0తో ఆధిక్యంలోకి వెళ్లింది.అనంతరం 209 పరుగుల భారీ లక్ష్య ఛేదనకు దిగిన భారత్‌కు ఆరంభంలోనే గట్టి ఎదురుదెబ్బ తగిలింది. సంజూ శాంసన్ (6), అభిషేక్ శర్మ (0) కేవలం 6 పరుగులకే పెవిలియన్ చేరడంతో జట్టు కష్టాల్లో పడింది. ఈ క్లిష్ట పరిస్థితుల్లో క్రీజులోకి వచ్చిన కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, ఇషాన్ కిషన్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. ముఖ్యంగా ఇషాన్ కిషన్ తనదైన శైలిలో బౌండరీలు, సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. కేవలం 32 బంతుల్లోనే 11 ఫోర్లు, 4 సిక్సర్ల సహాయంతో 76 పరుగులు చేసి ఔటయ్యాడు. ఈ ఇద్దరూ మూడో వికెట్‌కు 122 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పి భారత విజయాన్ని ఖాయం చేశారు.

ఇషాన్ నిష్క్రమణ తర్వాత క్రీజులోకి వచ్చిన శివమ్ దూబే (18 బంతుల్లో 36 నాటౌట్; 1 ఫోర్, 3 సిక్సులు) కూడా దూకుడుగా ఆడటంతో భారత్ మరో 28 బంతులు మిగిలి ఉండగానే సునాయాసంగా విజయాన్ని అందుకుంది. చివరి వరకు క్రీజులో నిలిచిన కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ 37 బంతుల్లో 9 ఫోర్లు, 4 సిక్సర్లతో 82 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. కివీస్ బౌలర్లలో మ్యాట్ హెన్రీ, జాకబ్ డఫ్ఫీ, ఇష్ సోధీ తలో వికెట్ దక్కించుకున్నారు. అంతకుముందు, ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 208 పరుగుల భారీ స్కోరు సాధించింది. కివీస్ ఇన్నింగ్స్‌లో రచిన్ రవీంద్ర (26 బంతుల్లో 44; 2 ఫోర్లు, 4 సిక్సులు) టాప్ స్కోరర్‌గా నిలవగా, ఆఖర్లో కెప్టెన్ మిచెల్ శాంట్నర్ (27 బంతుల్లో 47 నాటౌట్; 6 ఫోర్లు, 1 సిక్స్) మెరుపు ఇన్నింగ్స్‌తో జట్టు స్కోరును 200 పరుగులు దాటించాడు. భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్ 35 పరుగులిచ్చి 2 వికెట్లతో రాణించగా, హార్దిక్ పాండ్యా, హర్షిత్ రాణా, వరుణ్ చక్రవర్తి, శివమ్ దూబే తలో వికెట్ పడగొట్టారు.ఇక ఇరుజట్ల మధ్య మూడో టీ20 ఈ నెల 25న గువాహటిలో జరగనుంది.

# బుమ్రా, అక్షర్ పటేల్ ఆడటం లేదు

● టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్




ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా న్యూజిలాండ్‌తో జరుగుతున్న రెండో టీ20లో టీమిండియా టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. డ్యూ ప్రభావం నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నానని టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తెలిపాడు. ఈ మ్యాచ్ నుంచి బుమ్రాకు విశ్రాంతి కల్పించామని చెప్పిన సూర్య.. గాయంతో అక్షర్ పటేల్ దూరమయ్యాడని పేర్కొన్నాడు. 'మేం ముందుగా బౌలింగ్ చేస్తాం. ఇక్కడ అప్పుడే మంచు కురుస్తోంది. మేం ఈ మధ్య కాలంలో లక్ష్యాన్ని ఛేజ్ చేయలేదు. అందుకే ఇప్పుడు ఛేజింగ్ చేయాలనుకుంటున్నాం. పిచ్ చూడటానికి బాగుంది. మేం ఆడే ప్రతీ మ్యాచ్‌లోనూ.. అన్ని విభాగాల్లో మెరుగవ్వడానికి ప్రయత్నిస్తున్నాం. ఈ మ్యాచ్‌లో కూడా అన్ని రంగాల్లో అలాగే రాణించడానికి ప్రయత్నిస్తాం. మా తుది జట్టులో రెండు మార్పులు జరిగాయి. అక్షర్ పటేల్‌కు గత మ్యాచ్‌లో గాయమైంది. బుమ్రాకు ఈ మ్యాచ్ నుంచి విశ్రాంతి కల్పిచాం.'అని సూర్యకుమార్ యాదవ్ తెలిపాడు. మరోవైపు టాస్ గెలిస్తే తాము కూడా బౌలింగ్ చేయాలనుకున్నామని న్యూజిలాండ్ కెప్టెన్ మిచెల్ సాంట్నర్ అన్నాడు. 'మేం కూడా ముందుగా బౌలింగ్ చేయాలనుకున్నాం. మైదానంలో అప్పుడే మంచు కురుస్తుంది. పరిస్థితి మాకేమి అంత అనుకూలంగా మారుతుందని నేను అనుకోవడం లేదు. స్వదేశీ పరిస్థితుల్లో ఇలాంటి నాణ్యమైన జట్టుతో ఆడుతున్నప్పుడు, ప్రతీసారి ఎంతో కొంత నేర్చుకోవాల్సి ఉంటుంది. మేం కూడా నేర్చుకున్నాం. ముఖ్యంగా భారత బ్యాటర్లు ఇన్నింగ్స్ మొత్తం బ్యాటింగ్‌తో విరుచుకుపడ్డారు. బౌలింగ్‌లో మేం ఏం చేయాలో ఇప్పుడు మాకు అర్థమైంది. మా ప్రణాళికల విషయంలో మేం మరింత స్పష్టంగా ఉండి, వారిని కట్టడి చేయడానికి ప్రయత్నించాలి. మా జట్టులో మూడు మార్పులు జరిగాయి. రాబర్ట్‌సన్ స్థానంలో సీఫెర్ట్, క్రిస్టియన్ క్లార్క్ స్థానంలో జక్ ఫోల్క్స్, జేమీసన్ స్థానంలో మాట్ హెన్రీ జట్టులోకి వచ్చారు.'అని మిచెల్ సాంట్నర్ చెప్పుకొచ్చాడు.

# భారత్‌కు రాకపోతే బంగ్లాదేశ్‌కు రూ.240 కోట్ల నష్టం!

భారత్ వేదికగా జరిగే ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో పాల్గొనబోమని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు(బీసీబీ)స్పష్టం చేసింది. తమ మ్యాచ్‌లను శ్రీలంకకు తరలించాలని లేదంటే టోర్నీ నుంచి తప్పుకుంటామని తేల్చేసింది. భద్రత కారణాల దృష్ట్యా తమ జట్టును భారత్‌కు పంపే ప్రసక్తే లేదని బీసీబీ ప్రకటించింది. దాంతో బంగ్లాదేశ్ స్థానంలో స్కాట్లాండ్ బరిలోకి దిగేందుకు మార్గం సుగుమమైంది. త్వరలోనే ఈ వ్యవహారంపై ఐసీసీ అధికారిక ప్రకటన చేయనుంది. బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు అనాలోచిత నిర్ణయంతో ఆ దేశ క్రికెట్ మనుగడనే ప్రశ్నార్థకంగా మారింది. బంగ్లాదేశ్ ప్రభుత్వ ఒత్తిడితో తీసుకున్న ఈ నిర్ణయంతో బీసీబీకి భారీ ఆర్థిక నష్టం వాటిల్లనుంది. ఐసీసీ టీ20 ప్రపంచకప్ నుంచి బంగ్లాదేశ్ తప్పుకుంటే ఆ దేశ బోర్డు రూ. 240 కోట్ల వరకు నష్టపోయే అవకాశం ఉంది. బంగ్లాదేశ్ కరెన్సీలో ఇది దాదాపు రూ.325 కోట్లతో సమానం. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ఐసీసీ సభ్య దేశాలకు ఏటా ఇచ్చే ఆదాయ వాటాలో బంగ్లాదేశ్‌కు రావాల్సిన మొత్తాన్ని నిలిపేసే అవకాశాలు ఉన్నాయి. ఇది ఆదేశ క్రికెట్ బోర్డును స్తంభింపజేసే ప్రమాదం ఉంది.ఐసీసీ నుంచి రావాల్సిన బ్రాడ్ కాస్టింగ్ ఆదాయంలోని వాటాతో పాటు మొత్తం 60 శాతం ఆదాయాన్ని కోల్పోనుంది. ప్రపంచకప్ వంటి పెద్ద టోర్నీలను బహిష్కరిస్తే ఆ జట్టు స్పాన్సర్లు కూడా తప్పుకోనున్నారు. ఇది ఆ దేశ క్రికెట్ బోర్డు ఆర్థిక స్థితిని దెబ్బతీయనుంది.బంగ్లాదేశ్ తాజా నిర్ణయంతో ఆగస్ట్, సెప్టెంబర్‌లో భారత్‌తో జరగాల్సిన ద్వైపాక్షిక సిరీస్ కూడా రద్దు కానుంది. ఈ సిరీస్ ద్వారా బీసీబీకి బ్రాడ్ కాస్టింగ్ రైట్స్ ద్వారా భారీ ఆదాయం సమకూరే అవకాశం ఉండేది. ఇతర జట్లతో 10 మ్యాచ్‌లు ఆడటం ద్వారా వచ్చే ఆదాయం భారత్‌తో జరిగే ఒక సిరీస్‌లోనే లభిస్తుంది. ఇప్పుడు అది కూడా బంగ్లా క్రికెట్ బోర్డు కోల్పోనుంది. బంగ్లాదేశ్ ప్రభుత్వ క్రీడా సలహాదారుడు ఆసిఫ్ నస్రుల్ భారత్‌కు వెళ్లే ప్రసక్తే లేదని స్పష్టం చేశాడు. ఈ విషయమై మాజీ క్రికెటర్లు అతన్ని కలిసినా ప్రయోజనం లేకపోయింది. సీనియర్ ఆటగా÷-లెవరూ ఈ వ్యవహారంపై మాట్లాడటం లేదు. ముఖ్యంగా తమీమ్ ఇక్బాల్ వంటి గొప్ప ఆటగాళ్లకే గౌరవం దక్కని పరిస్థితుల్లో ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా మాట్లాడటం సరికాదని వారు భావిస్తున్నారు. ప్రపంచకప్ ఆడకపోయినా.. ఆటగాళ్లక ు మ్యాచ్ ఫీజులు అందజేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. కానీ అంతర్జాతీయ స్థాయిలో ఆడే ఆటగాళ్లకు డబ్బు ఒక్కటే లక్ష్యం కాదు. ప్రపంచ వేదికపై తమ నైపుణ్యాలను నిరూపించుకోవడమే ముఖ్యం. ఈ క్రమంలోనే ప్రభుత్వ నిర్ణయంపై బంగ్లా ఆటగాళ్లు అసంతృప్తిగా ఉన్నారు. రాజకీయ కారణాలతో బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు తీసుకున్న నిర్ణయం .. ఆ దేశ క్రికెట్‌ను చాలా ఏళ్ల పాటు వెనక్కి నెట్టివేస్తుందని క్రికెట్ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.





# రంజీ ట్రోఫీలో సర్ఫరాజ్ ఖాన్ ఐదో డబుల్ సెంచరీ !



ముంబై స్టార్ బ్యాట్స్‌మన్ సర్ఫరాజ్ ఖాన్ మరోసారి భారత దేశీయ క్రికెట్‌లో అద్భుతమైన బ్యాటింగ్‌తో అదరగొట్టాడు. స్థిరమైన బ్యాటింగ్‌తో నమ్మకున్న జట్టు విశ్వాసాన్ని నిలబెట్టాడు. 2025-26 రంజీ ట్రోఫీ ఆరో రౌండ్‌లో హైదరాబాద్‌పై జరిగిన మ్యాచ్‌లో డబుల్ సెంబచరీతో దుమ్మురేపాడు. తన ఆట తీరుతో ముంబైని పటిష్ట స్థితిలో ఉంచాడు. రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో ముంబై జట్టు పేలవమైన ఆరంభాన్ని పొందింది. జట్టు 82 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది, ఒత్తిడి స్పష్టంగా ఉంది. ఆ సమయంలో, సర్ఫరాజ్ ఖాన్ బ్యాటింగ్‌కు వచ్చాడు. అతను మొదట తనను తాను సంయమనంతో ఉంచుకున్నాడు, తరువాత తన సహజ దూకుడు ఆటతో పరుగులు సాధించడం ప్రారంభించాడు.మొదటి రోజు ఆట ముగిసే సమయానికి సర్ఫరాజ్ 142 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. రెండో రోజు కూడా అతని బ్యాటింగ్ అదే ఆత్మవిశ్వాసాన్ని ప్రదర్శించింది. అతను కేవలం 206 బంతుల్లోనే తన డబుల్ సెంచరీని చేరుకున్నాడు. చివరికి అవుట్ అయ్యే ముందు, సర్ఫరాజ్ 219 బంతుల్లో 19 ఫోర్లు, 9 సిక్సర్లతో సహా 227 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు.సర్ఫరాజ్ ఔటైన తర్వాతే హైదరాబాద్ బౌలర్లకు కొంత ఊరట లభించింది. ఈ ఇన్నింగ్స్‌తో ముంబై జట్టు 560 పరుగులు చేసింది. హైదరాబాద్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించిన భారత ఫాస్ట్ బౌలర్ మహ్మద్ సిరాజ్‌కు ఈ మ్యాచ్ అంతగా మంచిది కాదు. ఈ మ్యాచ్‌లో అతను కేవలం ఒక వికెట్ మాత్రమే తీసుకున్నాడు.దీనితో, సర్ఫరాజ్ ఖాన్ ఫస్ట్-క్లాస్ క్రికెట్‌లో ఐదు డబుల్ సెంచరీలు సాధించాడు. ఈ గణాంకాలు దేశీయ క్రికెట్‌లో అతని స్టామినాను ప్రతిబింబిస్తాయి. ప్రస్తుత రంజీ సీజన్‌లో కూడా అతను అద్భుతంగా రాణించాడు.

## సైనా నెహ్వాల్ ఆట నుంచి తప్పుకోవడంపై సీఎం చంద్రబాబు స్పందన

భారత బ్యాడ్మింటన్ దిగ్గజం సైనా నెహ్వాల్ ఆట నుంచి తప్పుకోవడంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. భారత క్రీడా రంగానికి ఆమె చేసిన సేవలను కొనియాడుతూ ఎక్స్ వేదికగా ప్రశంసల జల్లు కురిపించారు. సైనా నెహ్వాల్ సాధించిన విజయాలు దేశానికే గర్వకారణమని చంద్రబాబు పేర్కొన్నారు."సైనా నెహ్వాల్‌ను చూసి మనమంతా ఎంతో గర్విస్తున్నాం. భారత బ్యాడ్మింటన్ చరిత్రలో ఆమె ఒక సువర్ణాధ్యాయాన్ని లిఖించారు. మన బ్యాడ్మింటన్‌ను ప్రపంచ పటంలో సగర్వంగా నిలిపిన ఘనత ఆమె సొంతం. సైనా కఠోర శ్రమ, పట్టుదల, ఆమె సాధించిన విజయాలు ఒక చెరగని ముద్ర వేశాయి. ఇవి ఎంతోమంది యువ క్రీడాకారులు రాకెట్ పట్టుకుని కోర్టులో అడుగుపెట్టేలా స్ఫూర్తినిస్తూనే ఉంటాయి. బ్యాడ్మింటన్‌కు మీరు చేసిన సేవలకు ధన్యవాదాలు సైనా. రిటైర్మెంట్ తర్వాత మీరు చేపట్టబోయే పనులు విజయవంతం కావాలని, మీ భవిష్యత్తు బాగుండాలని కోరుకుంటున్నాను" అని చంద్రబాబు తన సందేశంలో పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, మోకాలి గాయాల కారణంగా ఇక ఆడలేనంటూ సైనా నెహ్వాల్ పరోక్షంగా బ్యాడ్మింటన్‌కు గుడ్ బై చెప్పడం తెలిసిందే. సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీ వంటి క్రీడా దిగ్గజాలు కూడా సైనా సేవలను కొనియాడుతూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు. లండన్ ఒలింపిక్స్ లో కాంస్య పతకం సాధించి భారతీయ బ్యాడ్మింటన్ ముఖచిత్రాన్ని మార్చిన సైనా.. తన నిర్ణయంతో అభిమానులను కాస్త నిరాశకు గురిచేసినా, భారత బ్యాడ్మింటన్ రంగంలో ఆమె ఘనమైన వారసత్వం మాత్రం శాశ్వతంగా నిలిచిపోతుంది.



# ఏకంగా 9 గంటల పాటు డబ్బింగ్ చెప్పిన కీర్తి సురేశ్



జాతీయ అవార్డు గ్రహీత, ప్రముఖ నటి కీర్తి సురేశ్ తన డెడికేషన్‌తో మరోసారి అభిమానులను ఆకట్టుకుంది. తాజాగా ఒక సినిమా కోసం ఏకంగా 9 గంటల పాటు డబ్బింగ్ చెప్పినట్లు సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది. డబ్బింగ్ స్టూడియోలో కాస్త అలసిపోయినట్లుగా ఉన్న ఫొటోను తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో పంచుకుంటూ.. "9 గంటల డబ్బింగ్ తర్వాత నా పరిస్థితి ఇది" అని పేర్కొంది. ఈ పోస్ట్ ఆమె పని పట్ల చూపే నిబద్ధతను తెలియజేస్తోంది.తన పాత్రలకు తానే సొంతంగా డబ్బింగ్ చెప్పుకోవడం కీర్తి సురేశ్ ప్రత్యేకత. 'మహానటి' చిత్రంలో సావిత్రి పాత్రకు తమిళం, తెలుగు భాషల్లో ఆమె చెప్పిన డబ్బింగ్ సినిమాకు ప్రాణం పోసి, జాతీయ అవార్డును సాధించిపెట్టింది. ఇటీవల వచ్చిన 'కల్కి 2898 ఏడీ'లో 'బుజ్జి' అనే ఏఐ క్యారెక్టర్‌కు ఏకంగా 5 భాషల్లో వాయిస్ అందించి తన విలక్షణతను చాటుకుంది. ఆమె వాయిస్ మాడ్యులేషన్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది.ప్రస్తుతం కీర్తి సురేశ్ చేతిలో పలు భాషల్లో భారీ ప్రాజెక్టులు ఉన్నాయి. తెలుగులో విజయ్ దేవరకొండ సరసన 'రౌడీ జనార్ధన' చిత్రంలో నటిస్తోంది. తమిళంలో ఓ సినిమాలో లాయర్ పాత్ర పోషిస్తుండగా, హిందీలో 'అక్కా' అనే రివెంజ్ థ్రిల్లర్ సిరీస్‌లో కనిపించనుంది.ఇక మలయాళంలో నటిస్తున్న 'తొట్టం' సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇది యాక్షన్ అడ్వెంచర్‌గా తెరకెక్కుతుండగా, ఇందులో కీర్తి మునుపెన్నడూ చూడని యాక్షన్ అవతార్‌లో కనిపించనుందని సమాచారం. 'ది రైడ్' వంటి అంతర్జాతీయ యాక్షన్ చిత్రాలకు పనిచేసిన వీ యాక్షన్ డిజైన్ టీమ్ ఈ చిత్రానికి స్టంట్స్ అందిస్తుండటం విశేషం. 'యానిమల్' ఫేమ్ హర్షవర్ధన్ రామేశ్వర్ దీనికి సంగీతం సమకూరుస్తున్నారు.



# లోకేశ్ కు ఎన్టీఆర్ విషెస్

టీడీపీ జనరల్ సెక్రటరీ, మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజు నేడు. ఈ సందర్భంగా ఆయనకు సినీ, రాజకీయ ప్రముఖుల నుంచి పుట్టినరోజు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. లోకేశ్ బావ, సినీ నటుడు జూనియర్ ఎన్టీఆర్ కూడా బర్త్ డే విషెస్ తెలిపారు. ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. "పుట్టిన రోజు శుభాకాంక్షలు నారా లోకేశ్. ఈ ఏడాది మీకు మరో అద్భుతమైన సంవత్సరం కావాలని ఆకాంక్షిస్తున్నా" అని ట్వీట్ చేశారు.



## మెగా ఫ్యాన్స్‌కు ట్రీట్..

# 'శశిరేఖ' వీడియో సాంగ్


మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా నటించిన బ్లాక్‌బస్టర్ చిత్రం 'మన శంకరవరప్రసాద్ గారు' నుంచి ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న 'శశిరేఖ' ఫుల్ వీడియో సాంగ్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. సంక్రాంతికి వచ్చి బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధించిన ఈ సినిమా నుంచి విడుదలైన ఈ మెలోడీ సాంగ్ ప్రస్తుతం ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది.ఈ పాటలో మెగాస్టార్ చిరంజీవి, లేడీ సూపర్ స్టార్ నయనతార మధ్య కెమిస్ట్రీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భీమ్స్ సిసిరోలియో అందించిన సంగీతం, అనంత శ్రీరామ్ రాసిన సాహిత్యం పాటకు ప్రాణం పోశాయి. భీమ్స్, మధుప్రియ ఆలపించిన ఈ గీతానికి భాను మాస్టర్ కొరియోగ్రఫీ చేశారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద విజయవంతంగా ప్రదర్శితమవుతున్న నేపథ్యంలో ఈ ఫుల్ వీడియో సాంగ్ విడుదల మెగా అభిమానులకు మంచి ట్రీట్ అని చెప్పాలి.

# పెద్దిలో మృణాల్ స్పెషల్ సాంగ్

'సీతా రామం' సినిమాతో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకున్న నటి మృణాల్ ఠాకూర్, ఇప్పుడు ఓ భారీ చిత్రంలో ప్రత్యేక గీతంలో అలరించనున్నారనే వార్తలు ఫిల్మ్‌నగర్‌లో చక్కర్లు కొడుతున్నాయి. మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'పెద్ది'లో ఆమె ఓ ఐటెం సాంగ్‌లో నటించనున్నట్లు తెలుస్తోంది.

ఈ పాట కోసం చిత్ర నిర్మాతలు ఇప్పటికే మృణాల్‌ను సంప్రదించారని, ఇది ప్రతిష్ఠాత్మక పాన్ ఇండియా ప్రాజెక్ట్ కావడంతో ఆమె వెంటనే అంగీకరించినట్లు సమాచారం. ఈ ప్రత్యేక గీతాన్ని భారీ హంగులతో, అద్భుతమైన సెట్‌లో చిత్రీకరించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ పాట కోసం సంగీత దర్శకుడు ఏ.ఆర్. రెహమాన్ ఇప్పటికే ఓ హుషారైన ట్యూన్‌ను సిద్ధం చేశారని ఇండస్ట్రీ వర్గాలు చెప్పుకుంటున్నాయి.ఇటీవలి కాలంలో అగ్ర కథానాయికలు ప్రత్యేక గీతాల్లో నటించడం ఒక ట్రెండ్‌గా మారింది. తక్కువ రోజుల కాల్షీట్లకు భారీ పారితోషికం లభించడంతో పాటు, యువతలో ఇలాంటి పాటలకు ఉన్న క్రేజ్ దృష్ట్యా స్టార్ హీరోయిన్లు ఐటెం సాంగ్స్‌కు ఆసక్తి చూపుతున్నారు. ప్రస్తుతం మృణాల్ హిందీ, తెలుగు భాషల్లో పలు ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. అల్లు అర్జున్-అట్లీ కాంబినేషన్‌లో రానున్న పాన్ వరల్డ్ చిత్రంలో కూడా ఆమె ఓ కీలక పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే.



# ఎట్టకేలకు విడుదలవుతున్న అనుపమ పరమేశ్వరన్ 'లాక్ డౌన్'

యువ కథానాయిక అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రలో నటించిన ఎమోషనల్ డ్రామా 'లాక్‌డౌన్' విడుదలకు ఎట్టకేలకు మోక్షం లభించింది. ఏఆర్ జీవా దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం జనవరి 30న థియేటర్లలో విడుదల కానుందని నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు "ప్రతి విరామానికి ఒక అర్థం ఉంటుంది.. జనవరి 30న లాక్‌డౌన్ చిత్రం థియేటర్లలోకి వస్తోంది" అంటూ చిత్రబృందం సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది.వాస్తవానికి ఈ సినిమా గత ఏడాది డిసెంబర్ 5నే విడుదల కావాల్సి ఉండగా, చెన్నైతో పాటు తమిళనాడులోని పలు ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలు, 'దిత్వా' తుపాను ప్రభావం కారణంగా వాయిదా పడింది. ఆ తర్వాత డిసెంబర్ 12న విడుదల చేయాలని భావించినప్పటికీ, అనివార్య కారణాల వల్ల అది కూడా సాధ్యపడలేదు. ప్రేక్షకుల భద్రత తమకు ముఖ్యమని పేర్కొంటూ అప్పట్లో లైకా సంస్థ సినిమాను వాయిదా వేసింది. ప్రస్తుతం పరిస్థితులు అనుకూలించడంతో ఈ నెలాఖరున సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నారు. వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్రంలో అనుపమ 'అనిత' అనే పాత్రలో కనిపిస్తుంది. కరోనా లాక్‌డౌన్ సమయంలో ఇంట్లో ఇబ్బందులు పడుతూ, బయట అప్పుల కోసం ప్రయత్నించే ఓ యువతి కథగా ట్రైలర్ ఆసక్తిని రేకెత్తిస్తోంది. చార్లీ, నిరోషా, లివింగ్‌స్టన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఎన్ఆర్ రఘునందన్, సిద్ధార్థ్ విపిన్ సంగీతం అందించగా, ఈ చిత్రానికి సెన్సార్ బోర్డు ఇప్పటికే 'యూ/ఏ' సర్టిఫికెట్ జారీ చేసింది. లేడీ ఓరియెంటెడ్ కథాంశంతో వస్తున్న ఈ చిత్రంపై మంచి అంచనాలు నెలకొన్నాయి.

# మార్చి తొలి వారం నుంచి రెగ్యులర్ షూటింగ్ ?



ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రాష్ట్ర పాలనా వ్యవహారాల్లో బిజీగా ఉంటూనే... తన సినీ ప్రయాణాన్ని కూడా కొనసాగిస్తున్నారు. 'ఓజీ' సినిమాతో బ్లాక్‌బస్టర్ అందుకున్న పవర్ స్టార్ ప్రస్తుతం హరీశ్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రంలో బిజీగా ఉన్నారు. ఈ సినిమాను సమ్మర్ కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.ఈ సినిమా తర్వాత పవన్ కల్యాణ్ దర్శకుడు సురేందర్ రెడ్డి కాంబినేషన్‌లో మరో భారీ ప్రాజెక్ట్ లైనప్‌లో ఉంది. ఈ చిత్రాన్ని 'జైత్ర రామ మూవీస్' బ్యానర్‌పై రామ్ తాళ్లూరి నిర్మిస్తుండగా, వక్కంతం వంశీ కథను అందిస్తున్నారు. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌పై పవన్ ఫ్యాన్స్‌లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

తాజాగా ఈ సినిమాకు సంబంధించి ఓ ఆసక్తికరమైన అప్డేట్ సినీ వర్గాల్లో జోరుగా ప్రచారం అవుతోంది. మార్చి తొలి వారం నుంచే ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ను ప్రారంభించేందుకు మేకర్స్ సిద్ధమవుతున్నారనే టాక్ వినిపిస్తోంది. అయితే, దీనిపై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613